దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States




ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా నియమితులైన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి అనురాధ సీఎం చంద్రబాబు నాయుడు ని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన చిత్రం –అమరావతి, అక్టోబరు 25 (వార్తాప్రభ) :

సంపుటి : 23 | సంచిక : 212 | ది. 26-10-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

● రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ● ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడంతో రాష్ట్రంలో ఆస్తుల విలువలు గణనీయంగా పెరిగాయి ● రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ఆరు నూతన పాలసీలు ● అమరావతి, పోలవరం, రైల్వే, జాతీయ రహదారుల అభివృద్ధి పనులతో సామాజిక ఆర్థికాభివృద్ధితో పాటు భవిష్యత్తు ఉజ్వలం ● రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద నాకు ఇల్లు లేదనే మాటకు అవకాశం లేకుండా 2029 కల్లా పేదలందరికీ శాశ్వత గృహాలు ● రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**అమరావతి,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్ తో పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారిందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. దాదాపు రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆరు నూతన పాలసీల నేపథ్యంలో దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు అంతా ఆంధ్రప్రదేశ్ వైపుకు చూస్తున్నారన్నారు. పరిశ్రమలు, ఎం.ఎస్.ఎం.ఇ. ఫుడ్, గ్రీన్ ఎనర్జీ, ప్రైవేటు పార్కులు, ఎలక్ట్రానిక్స్ కు సంబందించిన ఆరు నూతన పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ లోని ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో గాడితప్పిపోయిన వ్యవస్థలు అన్నింటినీ ట్రాక్ లో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధిపదంలో పరుగులు పెట్టించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహరహం కృషి చేస్తున్నారన్నారు. ఎంతో దూర దృష్టి ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎపీ అంటే ఎ–అమరావతి, పి–పోలవరం అనే బ్రాండ్తో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన వెంటనే పోలవరానికి కేంద్ర నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేయించడంలో ఘన విజయాన్ని సాదించారన్నారు. వచ్చే రెండుమూడేళ్లలో ఈ ప్రాజక్టు పూర్తి అవుతుందనే గట్టి విశ్వాసాన్ని రాష్ట్ర ప్రజల్లో ముఖ్యమంత్రి కల్పించారన్నారు. రాష్ట్ర రాజధాని అయిన అమరావతి ఇప్పటి వరకూ ఒక మిథ్యగా ఉండేదని, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అమరావతి అభివృద్ధి పనులు ఎంతో నూతనోత్సాహంతో వేగవంతంగా ముందుకు వెళుతున్నాయన్నారు. రానున్న రెండు మూడేళ్లలో రాష్ట్ర రాజధాని అమరావతి అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప కేపిటల్ సిటీగా మారుతుందనే భరోసాని, విశ్వాసాన్ని రాష్ట్ర ప్రజల్లో ముఖ్యమంత్రి కల్పించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో రైల్వే, జాతియ రహదారుల అభివృద్ధికై కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు మంజూరు అవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజక్టుల అభివృద్ధికై రూ.9,138 కోట్లు, జాతీయ రహదారుల అభివృద్ధికై రూ.6,280 కోట్లను కేంద్ర రాష్ట్రానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన అమరావతి, పోలవరం, రైల్వే, జాతీయ రహదారుల అభివృద్ధి పనుల ఫలితంగా సామాజిక ఆర్థికాభివృద్ధి ఎంతో గొప్పగా జరిగి భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

**2029 కల్లా నిరుపేదలు అందరికీ శాశ్వత గృహాలు..** రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద కూడా నాకు ఇల్లు లేదనే మాట అనే అవకాశం లేకుండా 2029 కల్లా రాష్ట్రంలోని నిరుపేదలు అందరికీ శాశ్వత గృహాలు నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి

- 8లో

## ఉచిత ఇసుకపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..



**అమరావతి, అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ఉచిత ఇసుక పాలసీ 2024లో సినరేజీ ఫీజు మాఫీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఇవాళ(శుక్రవారం) ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మైన్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవో జారీ చేశారు. ఉచిత ఇసుక పాలసీపై ఈ నెల 21వ తేదీన జరిగిన సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయలను అమలు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎటువంటి రుసుం చెల్లించకుండా ఇసుకను నిర్మాణ అవసరాలకు తీసుకు వెళ్లేలా ఆదేశాలు జారీ చేసింది. నిర్మాణ రంగంతో ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా సినరేజీ ఫీజు, మెరిట్ అన్ శాండ్ , డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్టు ఉత్తర్వుల్లో ఏపీ ప్రభుత్వం వెల్లడించింది. దీనివల్ల స్థానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగుతుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌ను నివారించేలా విజిలెన్స్‌నూ పటిష్టం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇసుక లభ్యతను పెంచేలా ప్రస్తుత ఇసుక పాలసీలో మార్పులు చేర్పులు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రస్తుతం సినరేజీ ఫీజు, డీఎంఎఫ్..మెరిట్ కింద మెట్రిక్ టన్ను ఇసుక 88 ఉండగా దాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉచిత ఇసుకపై ఉన్న పన్నులు, స్వయంగా ఇసుక తవ్వకం, తరలింపు ఇసుక లభ్యం కానీ జిల్లాలో స్టాక్ యార్డుల ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేసింది.. విజిలెన్స్ మానిటరింగ్‌పై విధివిధానాలు మార్పులు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఇసుక అక్రమంగా తరలి పోకుండా జీపీఎస్. చెక్ పోస్టుల వద్ద పటిష్ట తనిఖీలకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**ఉచిత ఇసుక పోర్టల్ ఆవిష్కరణ...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఉచిత ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ విధానం అమలు చేస్తుంది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పోర్టల్‌ను అవిష్కరించారు. దీంతో గ్రామ వార్డు సచివాలయాల్లో ఇసుక బుక్ చేసుకునే అవకాశం ఉంది. అధికారుల నుంచి ఇసుక రవాణా దారుల వరకు ఎలాంటి తప్పులు చెయ్యకుండా పోర్టల్ రూపకల్పన చేశారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధికారుల నేతృత్వంలో కమిటీలు వేశారు. ఇసుక స్టాక్ ఎంత ఉంది... సరఫరా కేంద్రాలు ఎన్ని ఉన్నాయి.. అనే వివరాలతో పోర్టల్ రూపొందించారు. 2వేల చదరపు అడుగుల లోపు నిర్మాణాల వరకు సాధారణ బుకింగ్ పరిధిలో... 2వేల చదరపు అడుగులు మించితే బల్క్ విధానంలో

- 8లో

## ప్రెస్ క్లబ్ ను స్వాధీనం చేసుకొని, అందరీ ప్రెస్ క్లబ్ గా మార్చండి

● రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కి. "ప్రెస్ క్లబ్ అందరిది"సాధన జే.ఏ. సి.వినతి
● ప్రెస్ క్లబ్ అంటే జర్నలిస్టులు అందరూ ఉంటారు కదా..?
● అందులో సంఘాల ప్రమేయం ఏమిటి..? తెలుసుకుంటా...! - మంత్రి పార్థ సారథి





**విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ఏపీయూడబ్ల్యూజే కబంధహస్తాలలో చిక్కుకున్న విజయవాడ ప్రెస్ క్లబ్ ను అందరి ప్రెస్ కప్ గా మార్చవలసిందిగా జర్నలిస్ట్ సంఘాల జేఏసీ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కోలుసు పార్థ సారథి కి వినతి పత్రం అందజేశారు. విజయవాడ లో దాదాపు 2000 కు పైగా అక్రిడేటెడ్ మరియు వర్కింగ్ జర్నలిస్టు లు ఉంటే ఏపీయూడబ్ల్యూజే కబంధ హస్తాలలో చిక్కుకున్న ప్రెస్ క్లబ్ కు వారికి ఇష్టం ఉన్న వ్యక్తులతో 120 మందినీ ఏపీయూడబ్ల్యూజే సభ్యులనే ప్రెస్ క్లబ్ సభ్యులుగా చూపిస్తూ ప్రస్తుతము ఉన్న కార్యవర్గం ఎన్నికైనన్నారు. వారు చూపించే 120 మంది సభ్యులలో పక్క ఉన్న గుంటూరు జిల్లా, ఎక్కడో ఉన్న కర్నూలు జిల్లా వారికి కూడా సభ్యత్వం ఇవ్వటం పట్ల వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఆ 120 మెంబర్ షిప్ లలో అనేక పెద్ద పత్రికలకు, అనేక ప్రముఖ ఛానల్ లకు, విజయవాడలో ఉన్న చిన్న, మీడియం పత్రికలకు కనీసం ఒక్క మెంబర్షిప్ కూడా ఇవ్వలేదనీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సభ్యత్వాలు ఇవ్వక పోవటమే కాక ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని ఏపీయూడబ్ల్యూజే పేరు మీద నాయకులు తీనివేయటమే కాక, వివిధ ప్రభుత్వ శాఖలకు కోట్లల్లో ప్రెస్ క్లబ్ పేరుమీద బకాయి పడ్డారాన్నారని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రెస్ క్లబ్ మాదే అనేందుకు "ఏపీయూడబ్ల్యూఏ" ఏ రకమైన ఆధారాలు చూపించలేకపోయారని గత సంవత్సరమే కలెక్టర్ కు సబ్ కలెక్టర్ నివేదిక ఇచ్చారని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖలకు బకాయి పడ్డ సొమ్మును ప్రెస్ క్లబ్ మాదే అంటున్న ఏపీయూడబ్ల్యూజే నాయకత్వం నుంచి తక్షణ వసూలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రెస్ క్లబ్ ను కాళి చేయమని ఏపీయూడబ్ల్యూజే నాయకులకు నోటీసులు జారీ చేశారని, ఆ మేరకు ప్రెస్ క్లబ్ ను కాళీ చేపించి, తక్షణమే ప్రభుత్వం అధికారులు, జర్నలిస్టులతో కమిటీ వేయాలన్నారు. అది "అందరి ప్రెస్ క్లబ్ గా మార్చేందుకు" ఆ కమిటీతో సభ్యత్వాలు సేకరించి "ప్రెస్ క్లబ్"విజయవాడ మీడియో మిత్రులందరి "ప్రెస్ క్లబ్" గా మార్చాలని వారు మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ప్రెస్ క్లబ్ అంటే అందరిది కదా..?" అందులో యూనియన్ ల ప్రమేయం ఏమిటో తెలుసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వీర్ల శ్రీ రామ్ యాదవ్,కుర్మా ప్రసాద్ బాబు,చందన మధు,కోటేశ్వర రావు తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం జేఏసీ నాయకులు రాష్ట్ర సమాచార సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్సు శుక్లా ను సెక్రటేరియట్లో కలిసి విజయవాడలో ఉన్న "ప్రెస్ క్లబ్"విజయవాడలో ఉన్న మీడియా మిత్రులందరీ ప్రెస్ క్లబ్ గా మార్చేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన వారందరికీ దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు

● ఎల్.పి.జి.కనెక్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు అర్హతగా ఈ పథకం అమలు ● ఈ పథకం అమలుకై ప్రతి ఏడాది రూ.2,684.75 కోట్ల మేర ప్రభుత్వం పై భారం ● అయిల్ కంపెనీలకు అడ్వాన్సుగా రూ.894.92 కోట్లను 29 న చెక్కు రూపేణా చెల్లింపు ● ఈ నెల 29 నుండి గ్యాస్ బుకింగ్ ప్రారంభం, 31 న ప్రతి ఇంటికీ తొలి సిలిండర్ డెలివరీ ● గ్యాస్ బుక్ చేసుకున్న 24 గంటల్లో పట్టణ ప్రాంతాల్లో, 48 గంటల్లో గ్రామీణ ప్రాంతాల్లో డెలివరీ ● గ్యాస్ సిలిండ్ డెలివరీ చేసిన 48 గంటల్లోనే లబ్దిదారుల ఖాతాలోకి నేరుగా రాయితీ సొమ్ము జమ ● మొదటి సిలిండర్ మార్చి 31 లోపు, రెండోది జులై 31 లోపు, మూడోది నవంబరు 30 లోపు ఎప్పుడైనా పొందవచ్చు ● టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు ● ఈ పథకం అమలుకై విధి విదానాలను నిర్ధేశిస్తూ నేడే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ ● రాష్ట్ర ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్



**అమరావతి, అక్టోబరు 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఈ దీపావళి నుండే మూడు ఉచిత గ్యాస్ సిలిండ్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, సంబందిత మార్గదర్శకాలను, విధి విధానాలను నిర్ధేశిస్తూ నేడే ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు రాష్ట్ర ఆహార & పౌర సరఫరాలు, వినియోగ దారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ నెల 31 న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, తదుపరి వెంటనే ప్రతి ఇంటికీ మొదటి గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. ఎల్.పి.జి.కనెక్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆథార్ కార్డు అర్హతగా ఈ పథకం అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు, 1.47 కోట్ల రేషన్ కార్డులు ఉన్నాయని, వీరిలో అర్హులు అందరికీ ఈ పథకం వర్తింప చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం అమలుకై ప్రతి ఏడాది ప్రభుత్వం పై రూ.2,684.75 కోట్ల మేర భారం పడుతుందన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కుంటున్నా సరే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం అమల్లో భాగంగా ఈ నెల 29 నుండి గ్యాస్ బుకింగ్స్ ప్రారంభించడం జరుగుతుంది, గ్యాస్ బుకింగ్ చేసుకోగానే ఒక ఎస్.ఎం.ఎస్. సంబందిత లబ్దిదారుని ఫోన్ నెంబరుకు వెళుతుందని, గ్యాస్ బుక్ చేసుకున్న 24 గంటల్లో పట్టణ ప్రాంతాల్లో, 48 గంటల్లో గ్రామీణా ప్రాంతాల్లో గ్యాస్ సిలిండ్లను డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసిన 48 గంటల్లోనే డి.బి.టి. విధానం ద్వారా లబ్దిదారుల ఖాతాలోని నేరుగా రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందజేసే మూడు ఉచిత సిలిండర్లలో మొదటి సిలిండర్ మార్చి 31 లోపు, రెండోది జూలై 31 లోపు, మూడోది నవంబరు 30 లోపు ఎప్పుడైనా పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ పథకం అమలుకై ఏడాదిని మూడు బ్లాక్ పీడియడ్లుగా పరిగణించడం జరుగుతుందని, మొదటి బ్లాక్ పీడియడ్ ఏప్రిల్ 1 నుండి జూలై 31 వరకు, రెండో బ్లాక్ పీడియడ్ ను ఆగస్టు 1 నుండి నవంబరు 31 వరకు మరియు మూడో బ్లాక్ పీడియడ్ ను డిశంబరు 1 నుండి మార్చి 31 వరకు పరిగణించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పథకం అమల్లో లబ్దిదారులకు ఏమన్నా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ పథకం అమలుకు సంబందించి ఇప్ప టికే మూడు ఆయిల్ కంపెనీలతో మాట్లాడం జరిగిందని, ఆయిల్ కంపె నీల వద్ద మరియు ప్రభుత్వం వద్ద ఉన్న డాటాను అనుసంధాపరుస్తూ ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం అమలుకై ఆయిల్ కంపెనీలకు అడ్వాన్సుగా రూ.894.92 కోట్లను ఈ నెల 29 న చెక్కు రూపేణా చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెపుతూ రాష్ట్రంలో ఉన్న 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లలో కేవలం 9.65 లక్షల గ్యాస్ కనెక్షన్లకు మాత్రమే ప్రధాన మంత్రి ఉజ్వల యోజనా పథకం వర్తింపు అవుతున్నదన్నారు. కాకినాడలో 52 వేల మెట్రిక్ టన్నుల్లో 27 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పి.డి.ఎస్. రైస్ గా గుర్తించడం జరిగిందని, ఇందుకు సంబందించి 11 మందిపై కేసులను కూడా బుక్ చేయడం జరిగిందన్నారు. మాట ఇచ్చిన ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే చెల్లింపులు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకూ 147 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలుచేసి 24 గంటల్లోపే దాదాపు రూ.34 లక్షలను

- 7లో

## 'బీసీ' పథకాలకు నిధుల కొరత రానివ్వం - మంత్రి ఎస్.సవిత



**అమరావతి,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** బీసీ అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, వెనుకబడిన తరగతుల సంక్షేమ పథకాలకు నిధుల కొరత రానివ్వబోమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత స్పష్టంచేశారు. అమరావతి లోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారులతో శుక్రవారం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏయే పథకాలు అమలవుతున్నాయి...వాటి పురోగతి ఏ స్థాయిలో ఉందో..? అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులపైనా ఆరా తీశారు. బీసీ భవనాలు, కాపు భవనాల ప్రగతితో పాటు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపైనా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల అభివృద్ధి చంద్రబా బునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల్లో బీసీలకు అభ్యున్నతికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నా మన్నారు. బీసీ సంక్షేమ శాఖలో అమలు చేసే పథకాలను నిధులు కొర త రానివ్వబోమని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీ ఏ కులాల్లోని సంచార జాతుల కోసం చేపట్టబోయే పథకాలు గురించి అడిగి తెలుసున్నారు. సీడ్ పథకంతో సంచార జాతులకు ఎంతో మేలుకలుగుతుందన్నారు. ఈపథకంపై బీసీ ఏలో అవగాహ కల్పించాలన్నారు. బీసీ హాస్టళ్లలో డైట్ బిల్లు కొంత మేర చెల్లించాలని, మిగిలిన బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

**26 జిల్లాల్లోనూ డీఎస్సీ కోచింగ్ సెంటర్లు...** ఉద్యోగాల కల్పనలో బీసీ యువతకు వెన్నుదన్నుగా నిలిచే బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా కోచింగ్ నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. త్వరలో జరగబోయే డీఎస్సీ పరీక్షకు సంబంధించి, 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయలేదని, త్వరితగతిన ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నోటిఫికేషన్లు వచ్చినప్పుడు మాత్రమే కోచింగ్ సెంటర్లు నిర్వహించకుండా, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ఆయా ఉద్యోగాలు, క్యాడర్ ను బట్టి బీసీ యువతకు కోచింగ్ ఇచ్చే ఆలోచన ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో బీసీ యువతకు సీఎం చంద్రబాబునాయుడు వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు.

**కేంద్ర పథకాలకు నిధుల కొరత రానివ్వం..** గత జగన్ పాలన రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడం వల్ల ఎన్నో కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోలేకపోయామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే 5 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వమిచ్చే అన్ని పథకాలనూ వినియోగించుకో డానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏయే కేంద్ర ప్రభుత్వాలకు ఎంతమేర రాష్ట్ర వాటా చెల్లించాలో చెబితే, ఇవ్వడానికి సీఎం చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. బీసీలకు మేలు కలిగే పథకాలకు నిధులు కొరత రానివ్వబోమని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున, గురుకులాల కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ అభిమానులకు షర్మిల మూడు పేజీల బహిరంగ లేఖ



**అమరావతి,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ఏపీ మాజీ సీఎం జగన్‌పై వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు వైఎస్సార్ అభిమానులకు 3 పేజీల బహిరంగ లేఖ రాశారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు. ఈరోజు పొద్దున సాక్షి పేపర్ చూశాను. సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి చేతిలో ఉంది. కాబట్టి ఏదైనా నమ్మించగలరు. అయినా వైఎస్సార్ అభిమానులకు అసలు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నం నాది. అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఒక పుస్తకం రాశారు. అందులో నాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. 'రాజశేఖర్ రెడ్డి గారికి లోకం అంతా ఒకెత్తయితే.. తన బిడ్డ షర్మిల ఒకెత్తు అని రాశారు. నాన్నకు నేనంటే ప్రాణం. నాన్న నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో, తక్కువ చేసో చూడలేదు. నాన్న బతికి ఉన్నన్ని రోజులూ ఒకే మాట అనేవారు. 'నా' నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం.

**నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా.. అది వైఎస్సార్ మ్యాండేట్..** వైఎస్సార్ బతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్ రెడ్డి సొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ 'గార్డియన్' మాత్రమే. అన్ని వ్యాపారాలు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచి పెట్టాల్సిన బాధ్యత ఆయనదే. ఇది రాజశేఖర్ రెడ్డి మ్యాండేట్. వైఎస్సార్ ఈ ఉద్దేశం ఆయన బిడ్డలమైన మాకు, ఆయన భార్యకు, కేవీపీ రామచంద్రరావు, వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయిరెడ్డి సహా సన్నిహితులందరికీ స్పష్టంగా తెలుసు. నాన్న బతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో సరస్వతి, భారతి సిమెంట్స్, సాక్షి మీడియా, క్లాసిక్ రియాలిటీ, యలహంక ప్రాపర్టీ, ఇలాంటివి ఏమైనా.. నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కు సమాన వాటా ఉండాలన్నది వైఎస్ఆర్ మ్యాండేట్.

**జగన్ చెబుతున్నవన్నీ కుటుంబ ఆస్తులే..** ఒక్క సండూర్ మినహా రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు ఏ ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదు. వైఎస్సార్ హఠాత్తుగా మరణించారు. తర్వాత కూడా ఏ ఆస్తి పంపకాలు జరగలేదు. ఈరోజు వరకు నాకు న్యాయంగా రావాల్సిన ఒక్క ఆస్తి కూడా నా చేతుల్లో లేదు. స్వార్జితం అని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే. రాజశేఖర్ రెడ్డి బతికి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది అవాస్తవం. ఈరోజు సాక్షిలో చూపినట్లుగా మా తాతల ఆస్తి చిన్నప్పుడే నా పేరు మీద పెట్టినంత మాత్రాన, అది నాన్న నాకు పంచిన ఆస్తి కాదు. ఇతరులతో ఒక వ్యాపారంలో చిన్న భాగం నా పేరు మీద పెడితే అది ఆస్తి పంచి ఇచ్చినట్లు కాదు. ఆస్తి పంచడం అంటే ఇవిగో ఈ ఆస్తులు.. నీకు ఇక ఇంతే అని మా నాన్న నాకు చెప్పి ఉంటే అది ఆస్తి పంచేయడమంటే..! నేను జగన్ మోహన్ రెడ్డి ఆస్తుల్లో వాటా అడుగుతున్నాను అనేది హాస్యాస్పదం. ఇవన్నీ కుటుంబ ఆస్తులు కనుక రాజశేఖర్ రెడ్డి నలుగురు చిన్న బిడ్డలకు

- 8లో

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం!!

- రుణమాఫీతో రైతు కన్నీళ్లు తుడిచిన సీఎం
- సన్నాలకు 500 రూపాయల బోనస్ ఈ సీజన్ నుండే
- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ రామగుండం: అక్టోబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని పుట్నూరు గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రుణమాఫీతో రైతు కన్నీళ్లు తుడిచిన సీఎం రేవంత్ రెడ్డి రైతును రాజు చేయాలని సన్నాలకు 500 రూపాయల బోనస్ ఈ సీజన్ నుండే అందజేయడానికి పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతు తన ధాన్యం అమ్మిన మూడు రోజుల్లో పంట డబ్బులు రైతు ఖాతాలో జమ చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు. రైతులను మోసం చేసే విధంగా తూకంలో కోత విధించే అధికారులను 24 గంటలలోపే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.

## తన దృష్టికి ఏ చిన్న సమస్య వచ్చినా పరిష్కరిస్తా

**-శాసనసభ్యులు అరికపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 25 (వార్తాప్రభ)**:మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డుల ను వేయాలని,డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని,విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే గోకుల్ ప్లాట్స్ కాలనీ లో పర్యటిస్తానని,గోకుల్ ప్లాట్స్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, సాయి బాబా దేవాలయం వద్ద త్వరలోనే సీసీ రోడ్డు లు ఏర్పాటు చేస్తామని,డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని,కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,డ్రైనేజి వ్యవస్థను ,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు.అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బ్రిక్ శ్రీనివాస్,సిహెచ్ సాంబయ్య, సంజీవరెడ్డి,ప్రకాష్ రెడ్డి ,ప్రభాకర్,మనోజ్, వెంకటేశ్వర రెడ్డి,దేవా,హరి ప్రకాష్, వెంకట రాంబాబు, బాలరాజు ,వెంకటేశ్వరరావు, సంఘం మహేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసిన ప్రజలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 25 (వార్తాప్రభ)** : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించారు, అలాగే సంక్షేమ సంఘాల నాయకులు తమ కాలనీలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అలాగే మిగిలి వున్న మరియు నూతనంగా చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వ్యయ ప్రణాళికలను రూపొందించి తొందరగా పనులు ప్రారంభించాలని అధికారులను అదేశించారు.



# రోడ్డు వైడెనింగ్ మోస్ట్ వాంటెడ్!!

- ఎమ్మెల్యే ఆలోచన విధానాన్ని స్వాగతిస్తున్నాం
- ఒకటి కావాలంటే ఒకటి కోల్పోక తప్పదు
- కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ సన్నీ భాయ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో రోడ్డు వైడెనింగ్ మోస్ట్ వాంటెడ్ అని తెలిపారు కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ సన్నీ భాయ్. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రోడ్డు వెడల్పులో భాగంగా సింగరేణి క్వార్టర్ తొలగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సన్నీ భాయ్ మాట్లాడుతూ.... పెరుగుతున్న ట్రాఫిక్ సందర్భంగా రోడ్డు వెడల్పు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆలోచన విధానాన్ని స్వాగతిస్తున్నాం అని అన్నారు. ఒకటి కావాలంటే ఒకటి కోల్పోక తప్పదు అని అన్నారు. అభివృద్ధి అనంతరం ప్రజలు ఆనందంతో ఆశ్చర్యానికి గురి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం... ప్రాణాలు కాపాడుదాం!!

- యాక్సిడెంట్ స్పాట్స్ గుర్తించి చర్యలు తీసుకోవాలి
- సమన్వయంతో వివిధ శాఖలు ముందుకు సాగాలి
- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్





**పెద్దపల్లి/రామగుండం: అక్టోబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ కోరారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్, సీపీ శ్రీనివాస్, కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీసు అధికారులు, వివిధ శాఖల ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా అధికారులు రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. యాక్సిడెంట్ స్పాట్స్ గుర్తించి చర్యలు తీసుకోవాలి అని సూచించారు. రోడ్డు బాగా లేకపోవడం, సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు లేని అలాంటి ప్రదేశాలను గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.

# ప్రజలకు నష్టం జరగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి

**-ఎవరికో ఏదో చేద్దామని ఇంకొకరిని బాధ పెడితే సహించాం**

**- బీజేపీ నేత రవి కుమార్ యాదవ్ హెచ్చరిక**







**శేరిలింగంపల్లి,అక్టోబర్ 25 (వార్తాప్రభ)**:గత కొన్నేళ్లుగా లింగంపల్లి రైల్వే బ్రిడ్జి కింద చిన్న వర్షానికే నీరు ఆగటం, రాకపోకలకు అంతరాయం కలగటం జరుగుతుంది.ఎన్నో సార్లు కంప్లైంట్స్ ఇచ్చి,సందర్శనల అనంతరం నిధులు మంజూరు చేసి, గత 2,3 రోజుల నుండి పనులు ప్రారంభించారు.ఎలా మళ్లించబోతున్నారోనని స్థానిక కాలనీల నాయకులు,ప్రజలు తెలుసుకోగా వారికి షాక్ అయ్యి సమాధానం దొరికింది.స్థానిక కాలనీల వాసులు, నాయకులు రవికుమార్ యాదవ్ కి సమస్య వివరించగా శుక్రవారం లింగంపల్లి రైల్వే బ్రిడ్జి నాలా పనులను లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్,స్థానిక కాలనీల వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి గాని, ఇక్కడ నీళ్లు నిలవకుండా వేరే దగ్గర సమస్య సృష్టిస్తాం అంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఉన్న నాలా విస్తరణ చేయకుండా డ్రెయిన్ మళ్లింపు పనులు ఎలా చేపడతారని,సరైన ప్రణాళిక తో పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ విషయాన్ని పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కూడా చర్చించి జోనల్ కమిషనర్ ని కలిసి స్థానిక కాలనీవాసుల నిర్ణయాలను పరిగణలోకి తీసుకొని పనులు చేపట్టేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రమేష్,కృష్ణా రెడ్డి,సుదర్శన్ రావు, వెంకటేశ్వరరావు,సోమయ్య యాదవ్,శ్రీను,నరసింహ యాదవ్,కిషోర్,కృష్ణ,విజయ్, మరియు స్థానిక కాలనీ వాసులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో అలరించిన నృత్య ప్రదర్శనలు





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 25 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో శుక్రవారం శ్రీ గీతికా కూచిపూడి డాన్స్ అకాడమీ నాట్య గురువర్యులు లక్ష్మి అనంత కృష్ణ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.విఘ్నరాజం భజే,గణేశా స్తుతి,గణేశా కౌతం,అన్నమాచార్య కీర్తనలు,జతిస్వరం,తిల్లాన, శివ స్తుతి,సరస్వతి స్తుతి, చంద్రచూడా,తిల్లాన, దశావతారం మొదలైన అంశాలను కళాకారులూ శరణ్య,మహతి,జ్ఞానశ్రీ, సంకీర్తన,యోజన,దేవంశీ, తేజస్విని, నాయనికా,తనుశ్రీ,మోక్షిత,పూజ్యనందనా,లాస్య,కేశవ రాణి, భవిష్య సాయి,గౌతమీ,సిరి చందన, తర్లిక,అరుణ,శాన్వి,రేణుక, మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

# ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రోడ్డు డివైడర్ పునరుద్ధరణ -పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి,అక్టోబర్25 (వార్తాప్రభ)**:వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ కమాన్ నుండి రూ.1 కోటి రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న రోడ్డు డివైడర్ ఆర్ సి సి గ్రిల్స్ తో నిర్మిస్తున్న డివైడర్ పనులను గురువారం అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ మాట్లాడుతూ పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేసేందుకు వీలుగా రోడ్డు మధ్యలో డివైడర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డివైడర్ ను నిర్మించాలని, డివైడర్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ గురువా రెడ్డి, రామకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పురెందర్ రెడ్డి, కాలనీ వాసులు ప్రసాద్,మాధవ్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పరిశీలన!!



**పెద్దపల్లి/ రామగుండం: అక్టోబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ పరిధిలోని రామగుండం రైల్వే స్టేషన్ ప్రాంతంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్, నగర ఫుల్ అడిషనల్ చార్జ్ కమిషనర్ జే.అరుణ శ్రీ స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమారుతో కలిసి పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి అని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## హె చ్ ఐ వి, ఎయిడ్స్, పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అక్టోబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**జూలూరుపాడు, జూలూరుపాడు మండలం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు వై ఆర్ జి కేర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్, క్షయ సుఖవ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా సుపర్వైజర్ కే కావేరి మాట్లాడుతూ: హెచ్ఐవీ అనేది నాలుగు రకరకాలుగా కొనసాగుతుందని తెలిపారు సురక్షితంగా కానీ, లైంగిక సంబంధాలు, రక్తమర్పిడి,కాలుషిత సూది ఇంజక్షన్లు వల్ల హెచ్ఐవీ సోకుతుందని తెలిపారు ,హెచ్ఐవీ సోకిన తల్లి నుండి జన్మంనిచ్చిన బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని , 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఏటా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో , సి హెచ్ జి రత్నకుమార్,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు, లింక్ వర్కర్ వేముల రమాదేవి,సుపర్వైజర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలకు మేలైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం

**- కార్పోరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 25 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గౌలిదొడ్డి లో రూ.49.55 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు.డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు భిక్షపతి,ప్రసాద్, సునీల్, ప్రసాద్,శ్రీను, రాజు,గోవింద,యాదయ్య,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు ఎత్తివేయాలి

**పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలి- ఆదివాసీ నాయకులు తంబళ్ల రవి**



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** అశ్వరావుపేట, నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న బెల్టు షాపులు పై చర్యలు తీసుకోవాలి ఆదివాసీ నాయకులు తంబళ్ల రవి అన్నారు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని అశ్వరావుపేట ఎక్సైజ్ సీఐ కి వినతి పత్రం ఇచ్చారు అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజవర్గం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించాలని,రాత్రి, పగలు అనే తేడా లేకుండా 24 గంటలు మద్యం బెల్ట్ షాపులలో అమ్ముతున్నారని,మద్యం వల్ల అధికంగా గ్రామీణ ప్రాంతాలలో యువత మత్తుకి బానిస అవుతున్నారు,చాలా కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని,గుడి పక్కన బడి పక్కన నియోజకవర్గంగా వ్యాప్తంగా చాలా చోట్ల బెల్ట్ షాపులు ఉన్నాయని అన్నారు తక్షణమే ఎక్సైజ్ శాఖ స్పందించి బెల్టు షాపులను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో కారం నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## కాపుల కోసం బాబు ఏమి చేయబోతున్నారంటే ?

ఏపీలో బలమైన సామాజిక వర్గంగా కాపులు ఉన్నారు. వారు ప్రతీ ఎన్నికకూ ఒక పార్టీకి మద్దతు ఇస్తూ ఉంటారు. అలా 2004లో కాంగ్రెస్ కి 2009లో ప్రజారాజ్యానికి 2014లో టీడీపీకి, 2019లో వైసీపీకి 2024లో టీడీపీ కూటమికి మద్దతుగా నిలిచారు. కాపులు ఎటు వైపు ఉంటే వారిదే విజయం అన్నది కూడా చరిత్ర నిరూపించిన విషయం.ఇదిలా ఉంటే 2024 ఎన్నికల్లో జనసేన కూడా టీడీపీ కూటమి పొత్తులో ఉండడం సైతం అనుకూలించింది. పవన్ మీద కాపులు కోటి ఆశలు పెట్టుకున్నారు. అలాగే చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఘట్ బంధన్ కి వారు ఓటు వేశారు. ఈ కూటమి సక్సెస్ కావాలని బలంగా ఆకాంక్షించారు.అందుకే గోదావరి జిల్లాలలో ఒక్క సీటు కూడా వైసీపీకి దక్కకుండా అన్నీ కూటమి అభ్యర్ధులే గెలుచుకున్నారు. ఇదిలా ఉంటే టీడీపీ కూటమి బ్రహ్మాండమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. అందులో కాపులది ప్రధాన వాటా ఉంది. దాంతో వారంతా కూటమి ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారు.తమకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే కాపులకు రానున్న అయిదేళ్ల కాలంలో పదిహేను వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.ఈ మొత్తం నుంచి రాష్ట్రవ్యాప్తంగా కాపు భవనాల నిర్మాణాలతో యువతకు అన్ని విధాలా అండగా నిలిచేలా కార్యచరణ సిద్ధం చేశారని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలోని కాపు సామాజిక వర్గానికి సీఎం చంద్రబాబు నాయుడు తోనే మేలు కలుగుతుందని ఆమె స్పష్టం చేశారు.కాపుల అభివృద్ధికి 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు అమలుచేసిన పథకాన్నింటినీ తిరిగి అమలు చేస్తామని ఆమె ప్రకటించారు. అప్పట్లో కాపు సామాజిక వర్గంలోని కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు విద్య, ఉద్యోగావకాశాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో కాపులకు మంచి రోజులు వచ్చాయని ఆమె అన్నారు. గడిచిన ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు.మొత్తం మీద చూస్తే చంద్రబాబు బలమైన కాపు సామాజిక వర్గానికి తగిన విధంగా న్యాయం చేసేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు మొదలెట్టారని అర్ధం అవుతోంది. అయిదేళ్లకూ పదిహేను వేల కోట్లు అంటే ఏడాదికి మూడు వేల కోట్లు అన్న మాట. ఇది నిజంగా కాపు సమాజాభివృద్ధికి ఎంతో మేలు చేసేదే అని అంటున్నారు.వీటితో పాటు కాపులకు ఈడబ్ల్యూఎస్ కేటగిరీ నుంచి అయిదు శాతం రిజర్వేషన్లు కూడా ఇవ్వాలన్న డిమాండ్ ఉంది.గతంలో బాబు అధికారంలో ఉన్నపుడు అదే విధంగా చేశారు. ఈసారి కూడా చేస్తే కాపులు బాబుకు శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారు అని అంటున్నారు. బాబు మదిలో ఈ విషయం కూడా ఉంటుందని అంటున్నారు. సో కాపులకు బాబే న్యాయం చేస్తారు అని టీడీపీ మంత్రులు పూర్తి ధీమాతో చెబుతున్నారు

# గుండెమంటతో చెప్తున్నా, బీసీల కులగణన, రాజ్యాధికారం జరగకపోతే సర్కారుల పునాదులు కదులుతాయి

- బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ డా పూర్ణచంద్ర రావు
- రానున్న రోజుల్లో వాడవాడల్లో పోరాటాల బాట,
- కమ్మలు, రెడ్లు మా ఘోష అర్థం చేసుకోవాలి

– బి. సి.నేతలు



**విజయవాడ, అక్టోబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**మొన్న మహాధర్నా నిర్వహించామనీ,, కులగణనపై మా పోరాటం ఇక తీవ్రం తరం చేయడానికే నిర్ణయించుకున్నామనీ,ఇందులో భాగంగా పార్టీ బీసీ సంఘాలతో కలిసి సమన్వయ కమిటీ ఏర్పాటు జరిగిందనీ బి. సి.నేతలు పేర్కొన్నారు.. ఇక సమీప భవిష్యత్తులో వాడవాడలా, గ్రామా గ్రామాన, కొండా, కోన, ఊరు, పట్నం అన్ని చోట్ల కులగణన పోరు హోరుగా మారనుందని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ మాజీ డీజీపీ డా పూర్ణచంద్ర రావు తెలియజేసారు. విజయవాడలోని బీసీసంఘాల సమన్వయ కమిటీ ఏర్పాటు సందర్భంగా వారు మీడియాని ఉద్దేశించి ఇలా మాట్లాడారు.అటు తెలంగాణాలో బీసీల డిమాండుకు తలవొగ్గి ప్రభుత్వం కులగాణపై చర్యలకు ఉపక్రమించిందనీ,కానీ ఆంధ్ర ప్రదేశ్ లో బీసీల సర్కారు అని గొప్పలు చెప్పుకునే సర్కారుకు మాత్రం చీమ కుట్టినట్టు లేదనీ, నయాపైసా ఖర్చు లేకుండా బీసీ రక్షణ చట్టం, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎందుకు కల్పించలేరు? అని ప్రశ్నించారు.అందుకే ఇక కులగణన ఉద్యమరూపం దాల్చే విధంగా వాడవాడలా, గ్రామశతిలో సమన్వయ కమిటీల ద్వారా పోరాటాలను రూపొందిస్తున్నామనీ,మా రెడ్డి, కమ్మ సోదరులకు కూడా ఈ సందర్భంగా పిలుపునిస్తున్నామన్నారు. మమ్మల్ని మీతోపాటుగా రాజ్యాధికారంలో భాగం చేసుకోండనీ,. క్యాపిటలిస్టు రాజకీయాలకు తలవొగ్గి చేసే పాలనలు ఎక్కువ రోజులు నిలవవు. ఒక మాజీ పోలీసు అధికారిగా కాదు, ఒక గుండెలు మండిన దేశ పోరునిగా చెప్తున్నా అన్నారు. ఇదే కొనసాగితే మీ ప్రభుత్వాల పునాదులు పెకిలించే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.. కాబట్టి కులగణన చేయండి. పెరుగుతున్న పేదరికాన్ని ఇష్యూ చేయని, డైవర్షన్ పాలిటిక్స్ కాదనీరోజుకు 70 మంది మిల్లియనీర్లు మనదేశములో పుట్టుకొస్తున్నందుకు ఆనందపడాలో లేక 60 కోట్ల ప్రజల ఆస్థి 16 బిలియనీర్ల ఆస్తికి సమానమై ఉందని బాధపడాలో మనమే నిర్ణయించుకోవాలన్నారు. ధనవంతులపై వెల్త్ టాక్స్ రద్దు చేసే ప్రభుత్వాలు పేదలకు ఏమి చేస్తున్నాయో అర్థం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి మాట్లాడుతూ, బీసీ సమన్వయ కమిటీ , బహుజన సమన్వయ కమిటీ లు ఇకపై కలిసి పనిచేస్తాయి. బహుజన సమాజ్ పార్టీ చొరవ తీసుకొని పార్టీలకతీతంగా ,సంఘాలకతీతంగా అన్ని సంఘాల వాళ్ళని అన్ని పార్టీల నాయకులు ఉన్నటువంటి బీసీ నాయకులు అందర్నీ కూడా సంఘటితపరిచి ఇంతకుముందే ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇక ముందు అటు కులగణన, ఇటు బీసీల హక్కుల సాధన, ఇటు బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమాల ద్వారా పార్టీ సంస్థాగతంగా బలపర్చుకుని సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు వందన్ కుమార్, పుష్పరాజు,వివిధ బీసీ సంఘాల నాయకులు కేశన శంకర్ రావు,వై. కోటేశ్వరరావు,బి సీ రమణ, అంగడాల పూర్ణ చంద్రరావు,అంపావతుని గోవిందు,వరగాని ఏడుకొండలు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి రైల్వే లైన్ రాష్ట్రానికి భారీ ప్రోత్సాహం

- విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 (వార్తా ప్రభ (ప్రతినిధి)**ప్రధాని మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, సీఎం చంద్రబాబు లకు విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్ ధన్యవాదాలు తెలిపారు. కేంద్రమంత్రి వర్గంలో ఏపీకి ప్రాధాన్యత కల్పిస్తూ అమరావతి రైల్వే లైన్ కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినందకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు, ఇందుకోసం కోసం కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాజధాని ప్రాంతానికి దేశంలోని పలు ప్రాంతాలతో కనెక్టివిటీ పెరిగే విధంగా రూ.2,245 కోట్లతో 57 కిలో మీటర్ల రైల్వే లైన్ కు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపటం రాష్ట్రానికి భారీ ప్రోత్సాహమన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నెరవేర్చుకుంటున్నారన్నారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్రం రూ.15 వేల కోట్లు ప్రకటించటం, ఇప్పుడు రూ.2,245 కోట్లతో అమరావతి కి రైల్వే లైన్ కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం శుభపరిణామని పేర్కొన్నారు. అమరావతితో పాటు వెనుకబడిన ప్రాంతలైన మైలవరం, నందిగామ కూడా కలిసే విధంగా ఈ రైల్వే లైన్ వుండటం ఆ ప్రాంత అభివృద్ధి కి దోహదపడుతుందన్నారు. సీఎం చంద్రబాబు కృషి, ప్రధానమంత్రి మోదీ సహకారంతో అమరావతి నిర్మాణం, రాష్ట్రాభివృద్ధి పురోగమనంలో పయనిస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అమరావతి విధ్వంసంతో పాటు అమరావతి రైల్వే లైన్ ను ఐదేళ్లూ పూర్తిగా తొక్కిపెట్టిందన్నారు. సీఎం గా చంద్రబాబు నాయుడు చేసిన కృషి వల్లే కేంద్రంలో ఈ ప్రాజెక్ట్ కి ఆమోదం లభించిందన్నారు.

## బెజవాడ కనకదుర్గమ్మ ని దర్శించుకున్న మంత్రి పి నారాయణ



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకిశుక్రవారం రాష్ట్ర మునిసిపల్ మరియు అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి పి. నారాయణ కేంద్ర హెచ్ యు డి సి ఓ అధికారులుతో కలిసి శ్రీ అమ్మవారి దర్శనమునకు విచ్చేయగా ఆలయ ఈఓ కె ఎస్ రామరావు ఆలయ సంప్రదాయం ప్రకారం మర్యాదలతో వీరికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం కల్పించారు.ఈ బృందంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ యు డి సి ఓ సి ఎమ్ డి సంజయ్ కులశ్రేష్ఠ, డి సి పి ఎం. నాగరాజ్, రిజినల్ చీఫ్ బి ఎస్ ఏ మూర్తి తదితరులు ఉన్నారు.శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి ఆలయ వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు మరియు చిత్రపటంని ఈ ఓ అందజేశారు.

## అమరావతి కి ప్రత్యేక రైలు మార్గం ఏర్పాటు పట్ల బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద వేడుకలు



**పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ రాష్ట్ర బిజెపి కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి కోసమై ప్రత్యేక రైల్వే లైన్ 57 కిలోమీటర్ల మార్గం కోసం రూ 2,245 కోట్లు కేంద్రం లో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం కేటాయిం చడం పై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర కార్యాలయం వద్ద బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొని ప్రధాని నరేంద్ర మోదికి,రైల్వే శాఖమంత్రి వర్యులు అశ్విని వైష్ణవ్ కు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.



## ఫినోలెక్స్ కంపెనీ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ





**విజయవాడ పశ్చిమఅక్టోబర్ 25 : (వార్తా ప్రభ ప్రతినిధి)**వరద బాధితులకు ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ముకుల్ మాధవ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ జరిగింది. శుక్రవారం స్థానిక 45వ డివిజన్ బాలాజీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక 45వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ వరద బాధితులకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిత్యవసర సరుకులను అందజేస్తున్న తీరు అభినందనీయమని అన్నారు. దీపావళి సందర్భంగా వరద బాధిత ప్రాంతాల ప్రజలు ఆనందంగా పండుగ చేసుకునేందుకు వీలుగా 17 రకాల సరుకులను స్వీట్లతో సహా ఇవ్వడం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమానికి 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫినోలెక్స్ ఏపీ తెలంగాణ హెడ్ సంకా శ్రీహరిరావు, ఏ. భాస్కర్ రావు మాట్లాడుతూ దీపావళికి వరద ప్రాంతాల ప్రజలు సైతం సంతోషంగా పండుగ చేసుకోవాలని ఉద్దేశంతో ఈ నిత్యవసర సరుకులు 1000 మందికి అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు బి. టి. రమేష్, సెక్రటరీ వెంకటయ్య, ఉపాధ్యక్షులు శరత్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మంది వ్యక్తులుకు

## జరిమానా విధించిన న్యాయస్థానం వారు

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. ఈ నేపథ్యంలో శుక్రవారం 5 వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 15 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు గారు 6 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున 9 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

# పాతబస్తీలో చిరు వ్యాపారుల ఆక్రమణల నియంత్రణ పై దృష్టి సారించిన ట్రాఫిక్ పోలీసులు

- ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే సహించేది లేదు
- హ్యాకర్స్ కి వన్ ట్రాఫిక్ సి ఐ ఉమామహేశ్వరరావు హెచ్చరిక





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పాతబస్తీలో ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు చిరు వ్యాపారుల ఆక్రమణలు నియంత్రణ పై దృష్టి సారిస్తున్నారు. నగరంలో అత్యంత వ్యాపార లావాదేవీలు సాగించేది పాతబస్తీలో నే నగరంలో రాను రాను జనసాంద్రత అనూహ్యంగా పెరుగుతున్న కొద్దీ ట్రాఫిక్ జామ్ సమస్యలను ప్రయాణికులు, ట్రాఫిక్ పోలీసులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి తరుణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు హ్యాకర్లు తీరని సమస్యగా మారింది. పైగా సొంత భవనాలు వున్న భవన యజమానులు మెట్లు వద్ద కాస్త స్థలాన్ని సైతం అద్దెకు ఇస్తున్నారు. దాంతో హ్యాకర్లు వల్ల ట్రాఫిక్ సమస్యలకు శాస్వితంగా పరిష్కారం లభించడంలేదు. వినియోగదారులు కూడా అడ్డదిడ్డంగా వాహనాలు రోడ్లు పక్కనే పార్కింగ్ చేస్తున్నారు. ఓ పక్కన హ్యాకర్లు, మరోపక్కన అనధికార పార్కింగ్, సెల్లారుల్లేని వ్యాపార భవనాలు వెరసి ట్రాఫిక్ నియంత్రణ పోలీసులకు సవాల్ గా మారింది. అందుకే వన్ ట్రాఫిక్ పోలీసులు ప్రధాన వ్యాపార కూడళ్ళలో హ్యాకర్ల ఆక్రమణల నియంత్రణ చర్యలు చేపట్టారు. శుక్రవారం రథం సెంటర్,మహామండపం ప్రాంతాల్లో చిరు వ్యాపారులకు, అలాగే కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్లలో పండ్ల వ్యాపారులకు, వస్త్రలత ఎదురుగా ఉన్న హ్యాకర్లు కి ట్రాఫిక్ సి ఐ ఉమామహేశ్వరరావు తన సిబ్బందితో స్వయంగా పర్యటించి చిరు వ్యాపారులకు హెచ్చరికతో కూడిన సలహాలు ఇస్తూ హద్దులు దాటిన వారిని సహించేది లేదన్నారు. ఇకనుంచి ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్ హస్తామని, ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐతే సి ఐ తో స్థానిక వ్యాపారులు తమ గోడును సి ఐ కి వెల్లడించారు. తమకు ఇంకా ఏ ఆధారం రేదని మా జీవనానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా కనికరించాలని,మీరు చెప్పిన నిబంధనలు పటిస్తామన తమ జీవనాధారమైన ఈ వ్యాపారాలకు మీరు చెప్పిన సరిహద్దుల్లోనే ఉంటామని పూర్తి స్థాయిలో అడ్డు పడొద్దని వేడుకొన్నారు.

## కుల్లూరు విద్యార్థికి జేఎన్టీయూ అనంతపురం డాక్టర్ ప్రధానం



**కలువాయి అక్టోబర్ 25 (వార్తాప్రభ)** మండలం కుల్లూరు గ్రామానికి చెందిన అచ్యుత ఆనంద్ దుర్గ దంపతుల ప్రథమ కుమారుడు అచ్యుత అనిల్ కు జేఎన్టీయూ ఏ అనంతపురం యూనివర్సిటీ డాక్టర్ ప్రధానం చేశారు. అనిల్ కుల్లూరు లోని ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి అనంతరం బీటెక్ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో పూర్తి చేశారు. ప్రస్తుతం జేఎన్టీయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ కె చంద్రశేఖర్ రెడ్డి మరియు ప్రొఫెసర్ ఆర్ భవాని పర్యవేక్షణలో గ్రౌండ్ వాటర్ అంశంపై పరిశోధన చేసి డాక్టర్ పొందారు.నెల్లూరు జిల్లా కుల్లూరు గ్రామానికి చెందిన అనిల్ తిరుపతిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో హెచ్ఓడి మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు.ఈ సందర్భంగా అనిల్ నీ తల్లిదండ్రులు బంధుమిత్రులు ఉపాధ్యాయులు మరియు మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం , నల్లినమ్మ అచ్యుత అనీల్ ని అభినందించారు.

## పశుగణన వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**చేజర్ల అక్టోబర్ 25 (వార్తాప్రభ)** చేజర్ల కలువాయి మండలాల్లో నేటి నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు పశుగణన జరుగుతుందని పశు సంవర్ధక శాఖ ఏడి అన్నపూర్ణ తెలిపారు.ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు.పశు గణన సిబ్బంది కలువాయి చేజర్ల మండలాల్లో



ప్రతి గడపకు వచ్చి విషయసేకరణ గావిస్తారనీ మీ ఇంటికి వచ్చే విషయ సేకరణ దారులకు పశువుల సమగ్ర సమాచారం అందించాలని కోరారు.పశుగణన భారతదేశం అంతటా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందన్నారు. సాధారణంగా అన్ని సాధుజంతువులు పెంపుడు జంతువుల వివరాలు గణన చేస్తారన్నారు.మీ ఇంటికి వచ్చే విషయసేకరణదారునికి మీ పశువుల పెంపుడు జంతువుల సమగ్ర సమాచారం అందించి తద్వారా పశు సంవర్ధకశాఖ పథకాల రూపకల్పనకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు గంగాధరం రాజేష్ మరియు కలువాయి చేజర్ల మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు 48వ డివిజన్ లో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం జయప్రదం చేయండి

- 48 వ,డివిజన్ తెదేపా అధ్యక్షులు పేరాబత్తుల రమణ పిలుపు




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి**విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) చేతుల మీదుగా శనివారం జరగబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమం జయప్రదం చేయాలని 48 వ,డివిజన్ తెదేపా అధ్యక్షులు పేరాబత్తుల రమణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నేడు (శనివారం) ఉదయం 10 గంటలకు చిట్టి నగర్ సెంటర్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలుగుదేశం సభ్యత్వాన్ని తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామనిపేరాబత్తుల రమణ విజ్ఞప్తి చేశారు.

## సంగం - కలిగిరి రోడ్డు లో రోడ్డు ప్రమాదం

- ఘటనా స్థలాన్ని చేరుకొని దర్యాప్తు చేపట్టిన సిఐ వేమారెడ్డి








**సంగం, అక్టోబర్ 25 (వార్తప్రభ):** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండలం కొరిమెర్ల సమీపం లో కలిగిరి వైపు నుండి టాటా ఏస్ వాహనాన్ని తీసుకు వస్తున్న రికవరీ వ్యాను ను వెనుక వైపు నుండి వేగంగా ఓ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రికవరీ వ్యాన్ తో పాటు టాటా ఏస్ వాహనం పాక్షికంగా దెబ్బతింది. కారులో ఉన్న వ్యక్తికి స్వల్ప గాయాలవడం తో ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సిఐ వేమారెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వాహనదారులు పరిమిత వేగంతో ప్రయాణం చేయాలని సూచించారు. ద్విచక్ర వాహదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

# నేటి నుండి 2025 ఫిబ్రవరి, 28 వరకు 21వ అఖిల భారత పశుగణన ప్రక్రియ...

**-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా.**

**విజయవాడ, అక్టోబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**నేటి నుండి వచ్చే ఏడాది 2025 ఫిబ్రవరి 28 వరకు జిల్లా వ్యాప్తంగా 21వ అఖిల భారత పశుగణన ప్రక్రియ జరుగుతుందని, నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా కోరారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు గణన ప్రక్రియను శుక్రవారం జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నిధిమీనా, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ రావు ఇంటి వద్ద నుండి పశుసంవర్ధక శాఖ జేడీ యం. హనుమంతరావు ఇతర అధికారులతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుంచి 2025 ఫిబ్రవరి, 28 వరకు నిర్వహించే 21వ అఖిల భారత పశుగణన ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా చేపట్టాలన్నారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది జిల్లాలోని ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను నమోదు చేస్తారన్నారు.



జిల్లాలోని 7 లక్షల రెండువేల900 కుటుంబాలను సందర్శించి వివరాలు సేకరిస్తారన్నారు. వికసిత్ ఆంధ్ర ప్రణాళిక రూపకల్పనకు పశుగణన ప్రక్రియ ఉపయోగపడుతుందన్నారు. పశుగణన దేశవ్యాప్తంగా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందన్నారు.అన్ని సాధుజంతువుల వివరాలు అనగా గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, పోనీస్ గాడిదలు మిథున్స్ యాక్స్, కంచర గాడిదలు, ఒంటెలు, ఏనుగులు, కుక్కలు మరియు కుందేళ్లు, పక్షిజాతులైన కోళ్లు, బాతులు, టర్కీకోళ్లు, మరియు ఇతర పెంపుడు జంతువుల వంటి 16 రకాల వివరాలు గణన చేస్తారన్నారు. ఇందుకు జిల్లాలో అన్ని మండలాలకు అవసరమైన సిబ్బందిని, సూపర్వైజర్ల ను నియమించి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో 241మంది ఎన్యుమరేటర్స్, 47 మంది సూపర్వైజర్లు నియమించిడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టిన 21వ అఖిలభారత పశుగణన ప్రక్రియపై పాడి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఇంచార్జ్ కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం 21వ అఖిలభారత పశుగణన ప్రక్రియపై రూపొందించిన నియమావళి పుస్తకాలు, ట్రావెలింగ్ కిట్లు, గోడపత్రికను ఇంచార్జ్ కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు డా. వి.గోపీచంద్ ,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "విద్యార్థులు గురువులను,తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలి"

**"భారత మహిళా మండలి అధ్యక్షురాలు రుత్తాల శ్రీలక్ష్మీ దేవి"**



**విజయవాడ పశ్చిమఅక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు తమకు విద్య నేర్పిన గురువులను, జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలి అని భారత మహిళా మండలి అధ్యక్షురాలు రుత్తాల శ్రీ లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం అజిత్ సింగ్ నగర్,59 వ డివిజన్ ఎం. కే. బేగ్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మహిళా మండలి సభ్యురాలు విజయశ్రీ మనవడు హిత్విక్ ధీర్ పుట్టిన రోజు వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, స్వీట్స్, పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్. ఇమామ్ బాషా అధ్యక్షత వహిస్తూ ఈ స్కూల్ లో చదివే వారంతా పేద కుటుంబాలకు చెందిన వారని, వారికి మహిళా మండలి సహాయ కార్యక్రమాలు చేయాలని కోరారు. మండలి కార్యదర్శి కామేశ్వరి మాట్లాడుతూ బాగా చదువుకుని కలెక్టర్లు, డాక్టర్లు అవ్వాలని చెప్పారు. మండలి సభ్యురాలు విజయశ్రీ చదువుకుంటూ ఇంట్లో తల్లిదండ్రుల కు చేదోడు వాదోడుగా ఉండాలని చెప్పారు. శ్రీ లక్ష్మీ దేవీ, విజయశ్రీ, కామేశ్వరి, హెచ్. ఎమ్. ఇమామ్ బాషా 100 మంది విద్యార్థులకు బ్యాగులు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉర్దూ టీచర్ పి. హామీదున్నిసా,. టీచర్లు టి. హేమలత, ఎమ్. నాగ పావని, సంధ్య, డి. పూర్ణ చంద్ర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెరుమాళ్లపాడు భూ సమస్యలపై గ్రామసభ



**చేజర్ల అక్టోబర్ 25 (వార్తాప్రభ)** మండలంలోని పెరుమాళ్ళపాడులో శుక్రవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభలో రీసర్వే సమస్యలపై అర్జీలు సేకరించడం జరిగినది.సదరు కార్యక్రమంలో చేజర్ల మండలం తహశీల్దారు పాల్గొని గ్రామస్తుల నుండి అర్జీలు స్వీకరించడం జరిగినది. రైతుల నుండి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గ్రామ సర్వేయర్ గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

## మున్సిపల్ కార్మికులకు బకాయిలను వేతనాలు తక్షణమే చెల్లించాలి

**కమిషనర్ కు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వినతి పత్రం**

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య కార్మికులకు 5 నెలల బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ కు కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏఐటీయూసీ అనుబంధ కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మున్సిపల్ కమిషనర్ బి పి శ్రీనివాసరావు ను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 నెలల వేతన బకాయిలను చెల్లించాలని,వరద ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ పాము కాటుకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చదల శ్రీను కు పూర్తి వైద్యం అందరూ చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందించాలని, యూనిఫాం తప్పనిసరిగా ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు.



సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషన బకాయి వేతనాలకు నెల మొదటి వారం లో చెల్లిస్తామని, పాముకాటుకు గురైన చదల శ్రీనుకు అండగా ఉంటామని, కార్మిక సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి టి నరసింహారావు, ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ జోజి, మానుపాటి గోపి,జి మధుసూదన్ రావు వేముల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు నమోదు

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):-** వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం కొండపల్లిలో శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైయస్సార్సీపి పార్టీ కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల అర్హత కలిగిన పట్టభద్రులందరూ నవంబర్ ఆరో తేదీలోపు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి పచ్చిగోళ్ళ పందు మాట్లాడుతూ వైయస్సార్సీపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి బలపరిచిన గౌతమ్ రెడ్డి ని గెలిపించాల్సిన అవసరం ఉందని మరియు ఎమ్మెల్సీగా గెలిపించుకుంటే ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ సమస్యలును పరిష్కరించుకోగలుగుతాము మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి చైతన్యపరిచి అందరూ వైస్సార్సీపి బలపరిచిన అభ్యర్థి గౌతమ్ రెడ్డి కు ఓట్లను వేసే విధంగా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రాజేష్ కౌన్సిలర్లు ఎమ్ ఏ బేగ్, మాజీ ఎంపీటీసీ కాండ్రకొండ శీను,మాజీ



సర్పంచ్ కాండ్రకొండ గురవయ్య, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు వసంతరావు, సీనియర్ నాయకులు పోరంకి శ్రీనివాసరావు,షేక్ బుడే,కంప జయరావు సచివాలయ కన్వీనర్లు పిట్టల మల్లికార్జునరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు హామీని వెంటనే అమలు చేయాలి

**● ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్స్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్**

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):-** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని వెంటనే అమలు చేయాలని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్స్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బస్టాండ్ వద్ద బొర్రా కిరణ్ కాంగ్రెస్ నాయకులు తో కలసి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. మైలవరం నుండి విజయవాడ వెళ్లే బస్సులో నాయకులు తో కలసి ప్రయాణీస్తూ మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో టిడిపి,జనసేన మరియు బిజెపి కూటమి మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఈ రోజు ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తుంగలోకి తొక్కిందని అన్నారు. మహిళల ఓట్ల కోసం కూటమి వారికీ ఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చిందన్నారు.కానీ అధికారంలోకి వచ్చి 4 నెలలు పైగా అయినా ఆ హామీని కూడా నెరవేర్చకపోవటం మహిళలను ముఖ్యంగా తెలుగింటి ఆడపడుచులను అవమానించినట్లే అని అన్నారు.అలాగే ఇచ్చిన హామీలను మరిచిపోయి లో ఏ ఒక్క హామీ ని కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదని కిరణ్ అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని చెప్పి ఎన్నికల్లో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి నెలలు గడిచిపోతున్నా వాటి గురించి ఊసే లేకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నారని,ఉచిత బస్సు ప్రయాణంపై ఇంత వరకు ఏ నిర్ణయం తీసుకోలేదని



విమర్శించారు.ప్రక్కన వున్న తెలంగాణ రాష్ట్రం మరియు కర్ణాటక లో వెంటనే అమలు చేశారని,ఏపీలో యీ పథకం అమలు చేయడానికి ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమం లో మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శికి పోతురాజు ఏసుదాస్,చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, శీలం రామకృష్ణ ,దోసపాటి గిరి కుమార్, పిట్టల నాగేశ్వరరావు,అన్నవరపు దుర్గారావు,అక్కల ప్రసాద్,చెఱుకు ఆనందరావు,వై కోటేశ్వరరావు,యూ శ్రీను మరియు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పామూరు పంచాయతీ కార్యదర్శి అరవింద మేడంను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీరామ్ శ్రీనివాసులు



**పామూరు అక్టోబర్ 25 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మేజర్ పంచాయతి కార్యదర్శిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన గంగిరెడ్డి అరవింద మేడం ను శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు (రియల్టర్) మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి శ్రీ షిరిడి సాయిబాబా చిత్రపటాన్ని బహుకరించారు. పామూరు పట్టణానికి పంచాయతీ కార్యదర్శి గా అరవింద మేడం రావటం చాలా ఆనందదాయకమని, ఎంతో అనుభవమున్న అరవింద మేడం పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించి పేరు, ప్రఖ్యాతులు పొందుతారని టిడిపి నాయకులు ప్రముఖ రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పామూరు ఇన్చార్జి లైబ్రేరియన్ భాస్కరరావు, పామూరు పట్టణ టిడిపి బూత్ ఇంచార్జ్ ఆర్ ఆర్ రఫీ, టిడిపి నాయకులు లింగం మధుసూదన్ రావు అరవింద మేడం ను సత్కరించిన వారిలో ఉన్నారు.

## బ్రాహ్మణపల్లి లో సీసీ రోడ్లు పనులు ప్రారంభం



**కలువాయి అక్టోబర్ 25 (వార్తాప్రభ)** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగుండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ మండల అభివృద్ధి ప్రదాత కురుగుండ్ల రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చల్లా రఘురామిరెడ్డి గోనుగుంట వెంకటేశ్వర్లు గడ్డం కిషోర్ రెడ్డి రాదయ్య గ్రామంలోని కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జే సుమతి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంపై శుక్రవారం కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి ఆలయమునకు విచ్చేసిన రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జే.సుమతి కి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు. స్వాగతం పలికారు.అనంతరం వీరు శ్రీ అమ్మవారి పంచాహారతుల సేవలో పాల్గొన్నారు. అనంతరం వీరికి ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రమ్, ప్రసాదం మరియు చిత్రపటం అందజేశారు.

## కావాలని ఉంది!



సాంకేతిక రంగాన రాణించి
దేశ కీర్తి నలుదిశలా చాటిన
ఘన "భారత రత్న" సాధించిన
అబ్దుల్ కలాం కావాలని ఉంది!
అహింసా మార్గాన్ని ప్రబోధించి
అహోరాత్రులు సత్యం శోధించి
నిరాడంబరంగా జీవించిన
గాంధీ తాత కావాలని ఉంది!
తెల్లోల గుండెల్లో నిదురించిన
వారి తూటాలకు బలి అయి పోయిన
విప్లవవీరుడు,వెలుగు సూర్యుడు
అల్లూరిలా కావాలని ఉంది!
అంధకారం పారద్రోలే
కరిగి కరిగి కాంతులు ఒసంగే
త్యాగానికే ప్రతిరూపమైన
క్రొవ్వొత్తిని కావాలని ఉంది!
రేయింబవళ్లు కాపలా కాసే
దేశం కోసం ప్రాణాలిచ్చే
సరిహద్దుల్లో పోరాడుతున్న
సైనికున్ని కావాలని వుంది!

**-గద్వాల సోమన్న,**

9966414580

## కుల్లూరులో జీర్ణోద్ధరణ పూజా కార్యక్రమం



**కలువాయి అక్టోబర్ 25 (వార్తాప్రభ)** మండలంలోని కుల్లూరు గ్రామంలో వీరాంజనేయ స్వామి దేవాలయం జిర్ణోద్దరణ పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి ద్వజస్తంభం ప్రతిష్ఠ ఒంటి వాహనం స్వామి వారి పీఠం ప్రతిష్ఠించి పూజా కార్యక్రమం వైభవంగా జరిపించారు.ఈ పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం నళినమ్మ దంపతులు పాల్గొని పూజలు చేసారు.అనంతరం స్వామి వారికి హోమం పత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ దేవాలయం జిర్ణోద్దరణకు బెంగళూరు లో నివాసం ఉన్న కుల్లూరు వాసి చల్లా సీతారామ్ కమల దంపతులు కుల్లూరు అంజనీ పుర వాసులు మరియు అధిక సంఖ్య లో స్వామి వారి భక్తులు ఈ ప్రతిష్ఠ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లెనిన్ సెంటర్‌లో దుకాణాలపై విరుచుకు పడ్డ అధికారులు

**● జీవనాధార షాపులు కూల్చివేత ● మామూళ్ల పెంచుకునేందుకే ● చిరు వ్యాపారుల ఉపాధి తొలగింపు దుర్మార్గం ● చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులకు జైలు శిక్ష పడిన సందర్భాలున్నాయి ● సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిరు వ్యాపారులు, కొనుగోలు దారుల సందడితో నిత్యం రద్దీగా ఉండే లెనిన్ సెంటర్‌లో శుక్రవారం పోలీసుల బందోబస్తుతో నగర పాలక సంస్థ అధికారులు, రోడ్డుప్రక్కన ఉన్న దుకాణాలను జేసీబీలతో తొలగించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తెల్లవారే సరికి తమ కొట్లు కూలిపోవటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. సమాచారం తెలుసుకున్న సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ పరిస్థితిని పరిశీలిం చారు. బాధితులతో మాటాడారు. ఈ సం దర్భంగా జి.కోటేశ్వరరావు స్థానిక వ్యాపారులతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ వీధివిక్రయదాల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెపుతున్న దానికి విరుద్ధంగా విజయవాడ నగర పాలక సంస్థ అధికారులు వ్యవ హరిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల బుడమేరు వరదలతో చిరువ్యాపారులు ఆస్తులు కోల్పోయి ఇబ్బందులు పడు తున్న వారిని ఆదుకో కుండా ఉన్న ఉపాధిని తొలగించటం దుర్మార్గం అన్నారు. కేంద్రం మెప్మా ద్వారా చిరువ్యాపా రులకు రుణాలు మంజూరు చేసి వారి వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతుందన్నారు. కాసుల కోసమే ఉన్న కార్పోరేటర్ల ఒత్తిడితో నగర పాలక సంస్థ కమీషనర్, అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు స్వయం ఉపాధితో బ్రతుకుతున్న వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. పండుగ సీజన్‌లో నెలవారి మామూళ్లు సరిపోతే కమీషన్‌లు పెంచుకునేందుకు చిరువ్యాపారస్తుల షాపులను తొలగించి ఒత్తిడి పెంచేందుకు కుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు. ఎక్కడ ఉన్న వారు అక్కడే వ్యాపారం చేసుకునే విధంగా కార్పోరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంగా చిరువ్యాపారుల పక్షాన సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలోని 64 డివిజన్‌లలో మున్సిపల్ అధికారులు వీధివిక్ర%య%దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. 10ఏళ్లుగా నగర సాలక సంస్థ, పోలీసులు, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్ శాఖలకు చెందిన అధికారులు చిరువ్యాపారులపై అరాచకాలు చేస్తున్నారని మండిపడ్డారు. టౌన్ వెండిరగ్ కమిటీ ఛైర్మన్ ఉన్న మున్సిపల్ కమిషనర్ వీధివిక్రయదారులకు ఉన్న చట్టాలను అమలు చేయటంగా ఉల్లంఘిస్తున్నట్లు చెప్పారు. వీధివిక్రయదారులను తొలగించాలంటే ముందస్తు నోటీసులు ఇవ్వాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించాలని చట్టంలో ఉందని, రాజకీయ నాయకుల అండతో చిరువ్యాపారులపై దౌర్జన్యాలు చేస్తూ చట్టాన్ని అభాసుపాలు చేస్తున్నారని చెప్పారు. గతంలో విశాఖపట్నంలో ఇలాంటి సంఘటన జరిగినప్పుడు అప్పటి విశాఖ కమీషనర్‌కి మూడేళ్లు జైలు శిక్షపడిరదని గుర్తు చేశారు. రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ శాఖా డైరెక్టర్‌గా ఉన్న హరినారాయణకి వీధివిక్రయ దారుల చట్టాల గురించి తెలుసని చెప్పారు. వీధివిక్రయదారులకు ఉన్న చట్టాలను సక్రమంగా అమలు చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, బుద్దె రాజా, ఎస్‌వీఎస్ చలం , ఏఐవైఎఫ్ నాయకులు లంకా గోవిందరాజులు, కంచర్ల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 25(వార్తా ప్రభ (ప్రతినిధి):–** స్థానిక ఆర్కే కాలేజీలో సైబర్ నేరాలపై శుక్రవారం నాడు విజయవాడ సైబర్ ఎస్సై శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ఇలాంటి వాటి పట్ల మరింత జాగ్రత్తగా మెలగాలని కోరారు. వివిధ రకాల ప్రేరేపిత మెసేజ్ లు, యాప్ల ద్వారా సైబర్ నేరగాళ్ళు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తారని వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తమ ప్రమేయం లేకుండా జరిగే లావాదేవీలకు సంబంధించి వివరాలు ఎవరికీ బహిర్గతం చేయరాదని, అనుచిత కాల్స్ మరియు మెసేజ్ లకు ఎలాంటి స్పందన ఇవ్వరాదని తెలిపారు. నిరక్షరాస్యత కలిగిన తమ పరిసర ప్రాంత వాసులందరికీ కూడా విద్యార్థులు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్ ఫణీంద్ర, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణం కుక్కల స్వైర విహారం

## సమస్యలపై స్పందించని మున్సిపల్ సిబ్బంది





**జగ్గయ్యపేట అక్టోబర్ 25 (వార్త ప్రభ)** పట్టణంలోని అన్ని వార్డులలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రతి వీధిలోను 10 నుంచి 15 వీధి కుక్కలు గుంపులుగా ఏర్పడి పాదాచార్లు, ద్విచక్ర వాహనదారులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులపై దాడులు చేస్తున్నాయి. మరియు కొంతమంది పెంపుడు కుక్కలను కూడా రోడ్డుపై విచ్చలవిడిగా వదలడం వల్ల కుక్కలు దాడులకు తెగబడుతున్నాయి. అధికారులు స్పందించి కుక్కలను నివారించే చర్యలు చేపట్టాలని. పెంపుడు కుక్కలకు వాక్సినేషన్ వేయించేలా ఆదేశాలు ఇవ్వాలని పట్టణవాసులు కోరుతున్నారు.

**సమస్యలపై స్పందించని మున్సిపల్ సిబ్బంది** పట్టణంలోని పలు వార్డులో వీధిలైట్లు వెలగడం లేదని , వీధిలైట్లు సరిచేయాలని అధికారులకు ఫోన్ చేసినప్పటికీ నెలల తరబడి వీధిలైట్లు రిపేరు చేయడం లేదని. పట్టణంలో వీధిలైట్ల నిర్వహణ అధ్వానంగా ఉందని. పలు వార్డులలో మున్సిపల్ వాటర్ పైప్ లైన్లు పగిలి త్రాగునీరు మురుకులుగా, దుర్వాసన వస్తున్నాయని. పనిచేయని సిబ్బందిపై చర్యలు తీసుకొని పట్టణంలో సమస్యలు తీర్చాలని పట్టణవాసులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు

# కోట్ల విలువైన చెరువు కబ్జా

- పట్టపగలు దర్జాగా గోడ నిర్మాణం
- వేరే సర్వే నెంబర్లతో భూముల రిజిస్ట్రేషన్ మాయా జాలం
- గతంలోనే బస్టాండ్ కు కేటాయిస్తూ తీర్మానం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం – ఛత్తీస్ గఢ్ జాతీయ రహదారి పక్కనే బస్టాండ్ కు కేటాయించిన రూ.కోట్ల విలువైన స్థలంపై కబ్జాదారుల కన్నుపడింది.కొండపల్లి పట్టణంలోని పబ్బతివాని చెరువు కబ్జాకు గురవుతోంది. ఆర్ఎస్ నెంబర్ 302, 303లో పది ఎకరాలకు పైగా పబ్బతి వాని చెరువు విస్తరించి ఉంది. తూర్పు వైపున స్థలాన్ని మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర రావు హయాంలో బస్టాండ్ కు కేటాయిస్తూ పంచాయతీ పాలకవర్గం తీర్మానించింది. పబ్బతి వాని చెరువు సర్వే నెంబర్లు 302, 303కు సమీపంలోని నెంబర్లతో రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లను చూపించి ఆ (పబ్బతి వాని చెరువు) స్థలం తమదేనంటూ కబ్జాలకు పాల్పడుతున్నారు. కొద్దిరోజుల క్రితం ఈ స్థలం విషయమై రెండు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. స్థలం తమదంటే తమదని ఘర్షణకు దిగారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు రంగంలోకి దిగి స్థలాన్ని సర్వే చేశారు. ఒక వర్గం ఈ స్థలంలో సిమెంట్ పోల్స్ పాతి కంచె వేసేందుకు సిద్ధమైంది. కొండపల్లి మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న పబ్బతి వాని చెరువు సర్వే నంబర్ల స్థానంలో ఇతర సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా విక్రయించి ఆ భూమిని కబ్జా చేసి గోడ నిర్మిస్తుంటే మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కబ్జాదారులకు మున్సిపల్ ఇప్పటికే రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాకు గురయ్యాయని, బస్టాండ్ కు కేటాయించిన స్థలాన్ని సైతం కబ్జా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్, రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాదారుల చెర నుంచి పబ్బతి వాని చెరువును పరిరక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అవసరమైతే మరోసారి సర్వే చేసి ఆక్రమణలను తొలగించాలని, భవిష్యత్ లో ఆక్రమణలు జరగకుండా నిర్దిష్టమైన హద్దులు ఏర్పాటు చేసి స్థలం చుట్టూ పటిష్టమైన రక్షణ కంచె ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేస్తున్నారు.

**కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు– వై.వెంకటేశ్వర్లు, ఇబ్రహీంపట్నం తహసీల్దార్** ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు. కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. పబ్బతి వాని చెరువు కబ్జా విషయం మా దృష్టికి వచ్చింది. రెవెన్యూ సిబ్బందిని పంపి గోడ నిర్మాణాన్ని నిలిపివేయించాం. రికార్డులు పరిశీలించి సర్వే చేస్తాం.. కబ్జాదారులపై చర్యలు తీసుకుంటాం.

# నేషనల్ అర్బన్ లైవ్లీ హుడ్ మెషిన్ 2.0 అమలుపై సమీక్ష సమావేశం




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ 2.0 అంశంపై మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ జాయింట్ సెక్రటరీ కుల్దీప్ నారాయణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నేషనల్ అర్బన్ లవ్లీ హుడ్ మిషన్ 2.0 ద్వారా కేంద్ర ప్రభుత్వం 6 క్యాటగిరి లో ఉన్న కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులకు ఋణ సదుపాయం కల్పించేందుకు పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం ను ఎంపిక చేయగా వాటిని మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ జాయింట్ డైరెక్టర్ కుల్దీప్ నారాయణ సమీక్షించారు.నేషనల్ అర్బన్ లైవ్లి హుడ్ మెషిన్ 2.0 అమలు కొరకు నవంబర్ 1 నుండి పైలెట్ ప్రాజెక్ట్ మొదలు పెట్టేందుకు కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్లైన కన్స్ట్రక్షన్, డొమెస్టిక్, ట్రాన్స్పోర్ట్, కేర్, వేస్ట్ వర్కర్లతో మొత్తం 150 గ్రూపులతో సిద్ధంగా ఉన్నందుకు మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ జాయింట్ సెక్రెటరీ కుల్దీప్ నారాయణ్ అభినందించారు.ఈ పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా అర్హత కలిగిన లబ్ధిదారులకు కేంద్ర సంక్షేమ పథకాలు అందించటం, సెల్ సెల్ గ్రూప్స్, కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్స్, ఏర్పాటు చేయటం, ఈ గ్రూపులు తయారుచేసిన వస్తువులను మేళ ద్వారా ఎగ్జిబిషన్లో ద్వారా వాళ్లను ప్రోత్సహించటం, కేర్ క్లస్టర్స్,డే కేర్ సెంటర్స్, షెల్టర్స్, ఇలాంటివి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవటమే ఈ పైలెట్ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, అడిషనల్ మిషన్ డైరెక్టర్ కేఎన్ వెంకటేశ్వరరావు, స్టేట్ మిషన్ మేనేజర్లు ఆర్. ఆదినారాయణ, వి. ప్రభావతి, జి. రంగాచార్యులు, ఎన్. ఎన్. ఆర్. శ్రీనివాస్, జాయింట్ డైరెక్టర్ అమృత్ మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ యు సి డి ఇంచార్జ్ డాక్టర్ లత, టెక్నికల్ ఎక్స్పర్టు ఫణి కుమార్, శేఖర్, శ్యామల, సుజాత, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయండి- కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



**కూకట్ పల్లి, అక్టోబర్25(వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వివేకానంద నగర్ కాలనీ లో సుమారు కోటి యాభై లక్షల రూపాయలతో మొదలైన సెంటర్ డివైడర్ మరియు సిమెంట్ రోడ్డు పనులను ఏఈ శ్రావణి స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగాకార్పొరేటర్ మాట్లాడుతూ వివేకానంద నగర్ కాలనీలో సెంటర్ డివైడర్ లేక పాదచార్లు మరియు మోటార్ సైకిల్ వాళ్ళు రోడ్డు క్రాస్ చేస్తూ యాక్సిడెంట్లకు మరియు టాపిక్ కి ఇబ్బంది అవుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్ డివైడర్ పనులు అలాగే సిమెంట్ రోడ్డు పనులు తొందరగా నాణ్యతతో చేసి ప్రజలు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరావు రామకృష్ణ స్ట్రీట్ అధ్యక్షులు పురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గార్మి ఉత్సవాల్లో పాల్గొన్న బండి రమేష్



**కూకట్ పల్లి,అక్టోబర్25 (వార్తాప్రభ)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అల్లాపూర్ డివిజన్ సఫదర్ నగర్ లో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ శుభ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మూడువేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు,మొయిజుద్దీన్, విటల్ రెడ్డి,కనకయ్య,సయ్యద్ ఐజాజ్ ,మస్తాన్ రెడ్డి,నజీర్, ఇర్ఫాన్,శివ చౌదరి,సంతోష్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "27న జరగబోయే బహిరంగ సభకు స్థల పరిశీలన"



**అడ్డగూడూరు: అక్టోబర్ 25 (వార్త ప్రభ)** అడ్డగూడూర్ మండల పరిధిలోనీ మానాయికుంట గ్రామంలో 27/10/2024న జరగనున్న తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి మూసి నది పునర్జీవన సమావేశ బహిరంగ సభ స్థలం పరిశీలన చేసిన తదనంతరం స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 27వ తారీఖున జరిగే బహిరంగ సభకు భారీ ఎత్తున జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలబోయిన లింగ యాదవ్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, ఇటికాల చిరంజీవి, మాజీ సర్పంచ్ నిమ్మనగొట్టి జోజి, లింగాల నర్సిరెడ్డి, బాలెంల సైదులు, చిత్తలూరి సోమన్న, గంగరాజు, బాలేంల విద్యాసాగర్, గూడెపు పాండు, వివిధ గ్రామాల అధ్యక్షులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు .

# మద్యం దుకాణాలలో ప్రభుత్వ నిబంధనలు ఎక్కడ



**జగ్గయ్యపేట అక్టోబర్ 25 (వార్తప్రభ)**ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం షాపులను గుడి,బడి, హాస్పిటల్స్,నివాస ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేయాలని,లిక్కర్ బాటిల్స్ లను విక్రయించడమే తప్పా,కూర్చోని త్రాగడానికి అవకాశం లేదని,దుకాణాల ద్వారానే లిక్కర్ అమ్మాలే తప్పా బెల్ట్ షాపులను ఏర్పాటు చేయకూడదనే నిభందనలు ఉన్నాయి.షాపుల ముందు సిసి కెమెరాల నిఘాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తెలియజేసిన్నట్లుంది.ఎవ్వరితే ప్రభుత్వ లాటరీ ద్వారా మద్యం షాపులను కేటాయించారో వారే నిర్వహించాలని ఉంది.సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన ప్రభుత్వ నిబంధనలు ఉండగా జగ్గయ్యపేట పట్టణం, నియోజకవర్గంలో దీనికి విరుద్ధంగా ఆచరణలో మద్యం షాపుల విక్రయదారులు నిభందనలు తుంగలో తొక్కారని ఆరోపణలు ప్రజల నుండి బలమంగా వినిపిస్తున్నాయి.జగ్గయ్యపేట పట్టణం,నియోజకవర్గంలో గల ప్రస్తుత పలు మద్యం షాపులు గుడి,బడి,నివాస ప్రాంతాలలో ఏర్పాటు చేసారని పలువురు ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.ఇదేకాకుండా మద్యం షాపుల నుండే మద్యం సేవించడానికి గ్లాసులు, తినుబండారాలను అమ్ముతున్నారని తెలుస్తోంది. పలు మద్యం షాపులకు ఆనుకొని సిట్టింగ్ కోసం షెడ్లు,రూములను ఏర్పాటు చేసి మద్యం సేవించడానికి కుర్చీలు బల్లలను ఏర్పాటు చేసారని తెలుస్తోంది.ఈ తతంగం అంతా సంబంధించిన ప్రభుత్వ అధికారులకు తెల్సిన కూడా ప్రభుత్వం నిబంధనలను పాటించాలనే సమాచారం చెప్పుతూ చేతులు దులుపుకుంటున్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చెప్పిన నిభందనలకు ఆచరణలో మాత్రం మద్యం షాపుల నిర్వహణ దీనికి భిన్నంగా ఉండటమే కాకుండా మద్యం అమ్మకాలు బారులను తలపిస్తున్నాయి.మద్యం షాపుల విక్రయ యజమానులకు ప్రభుత్వ అధికారులు అండదండలు ఉండటంతో ప్రభుత్వ నిభందనలకు వ్యతిరేకంగా ఇవ్వని జరుగుతున్నాయని, అధికారుల ఏమి పట్టించుకున్నట్లు లేకపోవడంతో వారి తీరుపట్ల పలువురు ప్రజలు విమర్శలను గుప్పిస్తున్నారు.మద్యం షాపుల నిర్వహణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను నీటి రాతలు కాకుండా ఇప్పటికైన తూచా అధికారులు షాపు యజమానులు ఆచరించేలా చూడాలని పలువురు ప్రజలు ప్రభుత్వ పెద్దలను కోరుతున్నారు.

# కేతనకోండ గ్రామంలో ఘనంగా గార్వి జెండా ఊరేగింపు మహోత్సవం



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో ముస్లిం సోదరులు గార్వి పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో జండా ఊరేగింపు మహోత్సవం నిర్వహించారు. గార్వి పండుగ గౌసేఆజం చిహ్నం గా జెండా ఊరేగింపు మేళ తాళాలతో వీధుల వెంట ఊరేగింపు నిర్వహించారు. గార్వి పండగ సందర్భంగా ఈనెల 27న గ్రామంలోని మసీదు వద్ద భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మత గురువులు షేక్ రహమతుల్లా, గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన చైర్మన్ జక్కుల శ్వేత శ్రీధర్...



**బెల్లంపల్లి అక్టోబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):**బెల్లంపల్లి పట్టణం 11వ వార్డులోని అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్ పరిశీలించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్వేతా మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని18 అంగన్వాడి కేంద్రాలకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో పిల్లలు ఆహ్లాద వాతావరణంలో చదువుకోవాలని ఒక్కో అంగన్వాడీ కేంద్రానికి 36 వేళ రూపాయిలు మంజూరు చేపించారాని అన్నారు. పిల్లలు ఆహ్లాదంగా సంతోషంగా ఆడుకునే విధంగా అంగన్వాడీ స్కూల్లో పెయింటింగ్ తో పిల్లలు ఆడుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చైర్మన్ జక్కుల శ్వేత శ్రీధర్ పేర్కొన్నారు..ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ మాధవి, పిల్లలు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీస్ నిధులకు మెండిచేయి

- గత ప్రభుత్వం మాదిరిగానే పోలీసులపై కొనసాగుతున్న నిర్లక్ష్యం..
- పోలీస్ లకు రావాల్సిన నిధులు విడుదల చేయాలి
- బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్..



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీస్ లకు రావాల్సిన సుమారు 50 కోట్ల నిధుల విషయంలో మొండిచేయి చూపుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుండి ఎస్పీ వరకు రెండున్నర ఏండ్ల నుండి టీఏలు,డీఏలు,సలెండర్ లివ్స్,పీఆర్సీ,ఏరియర్స్,జీపిఎస్ తో పాటు కొత్త పీఆర్సీ రావాల్సి ఉందని ఒక్కొక్కరికి రూ.లక్ష నుంచి రూ.3 లక్షల పైగా సుమారు రూ.5 కోట్ల రూపాయల వరకు దాదాపు 1,600 మందికి పైగా పోలీసులకు రావాల్సి ఉందని,గత ప్రభుత్వం బకాయిలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు.ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ప్రభుత్వం నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులకు రావాల్సిన బకాయిలు ఇప్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీసులకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,వంగా రవిశంకర్,తుంపూరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే మా అంతిమ లక్ష్యం

- పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ అక్టోబర్ 25 (వార్తా ప్రభ)** నియోజకవర్గం అభివృద్ధే మా అంతిమ లక్ష్యం అనిపాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేసి పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆమె అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసిందని, తాజాగా గ్రామాల అభివృద్ధికి సీఆర్ఆర్ నుండి రూ.22 కోట్లు, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టీఎఫ్ సీడీ నుండి రూ.5 కోట్ల నిధులు మంజూరైనట్లు ఆమె తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి , నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సోమరాజు శేఖర్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాడీ బిల్డింగ్ కేవలం బలమైన శరీరానికి మాత్రమే కాదు, ఒక బలమైన మనసుకు కూడా పునాది వేస్తుంది

## - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 25 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ని కలిసిన బాడీ బిల్డింగ్, అథ్లెటిక్ క్రీడాకారుడు మిస్టర్ రంగా రెడ్డి జిల్లా బాడీ బిల్డింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన కుత్బుల్లాపూర్ గ్రామ నివాసి క్రాంతి కుమార్ ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ క్రీడ శారీరక దారుఢ్యానికే కాకుండా, మానసిక పట్టుదలకూ ఎంతో మేలుచేస్తుంది. ఇది మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, స్వీయ శక్తిని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడంతో పాటు మనస్సు ప్రశాంతంగా ఉండేలా చేస్తుందనీ వారు తెలిపారు. అదే విధంగా రానున్నరోజుల్లో క్రాంతి కుమార్ రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో మరిన్ని విజయాలు సాధించి కన్న తల్లి దండ్రులకు, పుట్టిన ఊరు కుత్బుల్లాపూర్ గ్రామానికి, నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు, అలాగే నియోజకవర్గంలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎప్పుడూ ముందు ఉంటానని తెలిపారు. గత ప్రభుత్వం హాయంలో నియోజకవర్గం పరిధిలోని పలు పార్కులలో ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేసిన సంగతి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘం నాయకుడు ఆటో బలరాం, తోటి క్రీడాకారులు ఈదుగుల ఈశ్వర్, సంపత్, నరేందర్, బంతి, సాయి కిరణ్, వెంకులు, శివ, సాగర్, చందు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయ భవనాన్ని సందర్శించిన చైర్మన్ కేడం లింగమూర్తి

**హుస్నాబాద్అక్టోబర్ 25 (వార్తాప్రభ) :** :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి సందర్శించారు. నూతన గ్రంథాలయ భవనానికి మరో 30 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని వాటితో త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి త్వరలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తామని కేడం లింగమూర్తి తెలిపారు.

# 1,80,098 మంది బాధితులకు రూ. 296.82 కోట్లు జమ

● జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా



**విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ఇటీవల వరద ముంపు ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని.. 1,80,098 మంది బాధితుల ఖాతాల్లో రూ. 296.82 కోట్లు నేరుగా ఖాతాల్లో జమచేసినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత సెప్టెంబర్‌లో సంభవించిన వరదలతో జిల్లాలో 179 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని ప్రజలు ఇబ్బందిపడ్డారని.. బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నష్ట గణన చేపట్టి, బాధితుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమచేసినట్లు తెలిపారు. ఇళ్లు, ఎంఎస్ఎంఈ, వాహనాలు, వ్యవసాయం, పశుసంవర్థక, మత్స్య, చేనేత, ఉద్యానవన తదితరాల నష్టాలకు సంబంధించి శుక్రవారం నాటికి 1,80,098 మంది బాధితుల ఖాతాల్లో డీబీటీ ద్వారా రూ. 296.82 కోట్లు జమచేసినట్లు వివరించారు. లబ్ధిదారుల జాబితాలను సచివాలయాల్లో ప్రదర్శించడం జరిగిందని.. ఆపై అదనంగా ప్రజల నుంచి కలెక్టరేట్‌లో స్వీకరించిన దరఖాస్తులను పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)లో నమోదుచేసి, పరిశీలించినట్లు తెలిపారు. ఇలా నమోదుచేసిన 2,954 దరఖాస్తులను క్షుణ్నంగా పరిశీలించి, అర్హులైన బాధితులకు సంబంధించి ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతాల్లో సాయం జమచేసినట్లు వెల్లడించారు. 256 దరఖాస్తులకు సంబంధించిన డేటా అందుబాటులో లేనందున, నగదు జమకాలేదని.. వీటి వివరాలను కూడా తీసుకొని, సాయాన్ని జమచేయడం జరుగుతుందని నిధి మీనా వివరించారు. సాయం అందకుండా ఏ ఒక్క బాధిత కుటుంబం మిగిలిపోకూడదనే ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో జిల్లా అధికార యంత్రాంగం కృషిచేసి, సాయం అందించినట్లు తెలిపారు.

# ఈ నెల 26న ఏపీ జీఎన్‌ఏ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల ఎన్నికలు

● ఏపీ జీఎన్ఏ ఎన్నికల నిర్వహణ అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి

**విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ (ఏపీ జీఎన్ఏ) ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ నెల 26న అసోసియేషన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల ఎన్నిక జరగనుందని ఎన్‌టీఆర్ జిల్లా కోఆపరేటివ్ అధికారి, ఏపీ జీఎన్ఏ ఎన్నికల నిర్వహణ అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అసోసియేషన్ బైలాస్, ఏపీ సీఎస్ (ఆర్‌వోఎస్ఏ) నిబంధనలు–2001 ప్రకారం అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందని, ఇందులో భాగంగా ఈ నెల 26వ తేదీ శనివారం విజయవాడ, ఎంజీరోడ్, రాఘవయ్య పార్కు సమీపంలోని కృష్ణా జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్‌లో ఉదయం ఏడు గంటలకు చేపట్టే రాష్ట్ర ఆఫీస్ బేరర్ల ఎన్నిక ప్రక్రియకు సంబంధించిన సమావేశానికి ఎన్నికైన జిల్లా యూనిట్ల ఆఫీస్ బేరర్లు హాజరుకావాలని శ్రీనివాసరెడ్డి సూచించారు. సంబంధిత జిల్లా ఎన్నికల అధికారి జారీచేసిన ఒరిజనల్ డిక్లరేషన్ ఫారం (ఫారం 12)తో పాటు ఫొటో గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని కోరారు.

# రీసర్వే భూసమస్యలపై అర్జీలు స్వీకరణ



**మైలవరం,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** మండలంలోని గణపవరం గ్రామంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్ జి.బాలకృష్ణ రెడ్డి అధ్యక్షన గ్రామ సభ జరిగింది.గతంలో గ్రామ రెవిన్యూ పరిధిలో జరిగిన రీసర్వే భూసమస్యలు పై రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ గ్రామ సభలో మొత్తం 40 అర్జీలు వచ్చాయని తహశీల్దార్ తెలిపారు.అయితే రీసర్వే భూసమస్యలు పై మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఆన్లైన్ ద్వారా మొత్తం 3,612 అర్జీలు వచ్చినట్లు తెలియజేశారు.వీటిలో రెడ్డిగూడెం మండలం 472 అర్జీలు, మైలవరం మండలంలో 682, జి.కొండూరు మండలంలో 313, విజయవాడ రూరల్ మండలంలో 956, ఇబ్రహీంపట్నం మండలంలో 1196 చొప్పున రైతులు అర్జీలు సమర్పించడం జరిగిందని తహశీల్దార్ బాలకృష్ణ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మోతియ, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిషోర్, మండల సర్వే అధికారి,గ్రామ రెవిన్యూ అధికారి రవి కిషోర్,గ్రామ సర్వేయర్, రైతులు పాల్గొన్నారు.

# యువతకు వినూత్న మరియు భవిష్యత్తు నైపుణ్యాలపై సీడ్ యాప్ సంస్థ లో వర్క్‌షాప్




**విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** పరిశ్రమతో రాష్ట్ర యువతను మమేకం చేసే లక్ష్యంతో వారికి శిక్షణ అందించి మెరుగైన ఉపాధితో మంచి జీవితాలను అందించేందుకు సీడ్ యాప్ సంస్థ కృషి చేస్తుందని సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. ఎనిమిది సెక్టార్ల వారితో ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో సీడ్ యాప్ కార్యాలయంలో శుక్రవారం యువతకు శిక్షణ, ఉపాధి పై వర్క్ షాపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీడ్ యాప్ సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రలకు అవసరమైన శిక్షణ, నైపుణ్యం కల్గిన యువతను అందించేందుకు సీడ్ యాప్ సన్నద్ధంగా ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన అత్యాధునిక ఆరు విధానాల రూపకల్పనలో సీడ్ యాప్ ఉందన్నారు.. రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించే వారికి స్కిల్డ్ యువతను అందిస్తామన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ప్రస్తుతం మరియు భవిష్యత్ లో పరిశ్రమల డిమాండ్లకు అవసరమైన వారి కోసం నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలను ప్లాన్ చేయడానికి ఇది సరైన సమయమన్నారు. సీడ్ యాప్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డా. కె. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ 2005 నుండి వివిధ నైపుణ్యాభివృద్ధి పథకాలను రాష్ట్రంలో అమలు చేయడంలో సీడ్ యాప్ సంస్థ విజయవంతమైన ట్రాక్ రికార్డ్‌ను కలిగి ఉందన్నారు. ప్రస్తుతం భారతదేశ ప్రభుత్వ చొరవ తో 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ' అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్, లెదర్, ఫర్నీచర్ & ఫిట్టింగ్స్, ఫుడ్ ఇండస్ట్రీ, కెపాసిటీ & స్కిల్ ఇనిషియేటివ్, రత్నాలు & ఆభరణాలు, హస్తకళలు, గృహ కార్మికులు, వికలాంగులు మరియు క్రీడల కు సంబంధించిన అధికారులతో వర్క్ షాపు నిర్వహించారు. ఈ వర్క్ షాపులో వివిధ రంగాల్లో శిక్షణా కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రాలుగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయడం కోసం వివరణాత్మక చర్చలు కూడా జరిగాయి. శిక్షణ మరియు నాలెడ్జ్ పార్టనర్‌షిప్ సహకారం కోసం సీడ్ యాప్ లెదర్, సెక్టార్ స్కిల్ కౌన్సిల్ మరియు ఫర్నీచర్ & ఫిట్టింగ్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌తో ఒక అవగాహన ఒప్పందం జరిగింది.. ఈ వర్క్ షాపులో సీడ్ యాప్ సంస్థ సిబ్బంది మరియు డీడీయూజీకేవై ప్రాజెక్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

# అఖిలభారత పశుగణన ఆంధ్రప్రదేశ్ పోస్టర్ ఆవిష్కరణ



**నందిగామ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** నేటి నుండి ఫిబ్రవరి 28 వరకు పట్టణ మరియు గ్రామాలలోని గేదెలు, గొర్రెలు,మేకలు, పందులు తదితర పశువుల సంఖ్యను పశుసంవర్ధక శాఖ అధికారులు లెక్కిస్తారని ఆ శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం నాడు స్థానిక శాసనసభ్యురాలి కార్యాలయంలో 21వ అఖిలభారత పశు గణన ఆంధ్రప్రదేశ్ పోస్టర్ను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, లింగాలపాడు శ్రీను మరియు పశు సంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు శిక్షణా తరగతులు






**మైలవరం,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో మైలవరం సబ్ డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం,జి.కొండూరు. మైలవరం మండలాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు, ఎంపిఈవొ లకు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణలో జిల్లా వనరుల కేంద్రం డిడిఏ టి.మాధవీ లత కొన్ని సూచనలు,సలహాలు ఇచ్చా రు.పురుగులు, తెగుళ్ళు గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన యాప్ (App) తో ఫొటోలు తీసి పెట్టినట్లైతే శాస్త్రవేత్తల ద్వారా సమాధానం పంపబడుతుందని తెలియజేశారు.యాప్ వాడే విధానంపై విఏఎ, వి హెచ్ ఎ, ఎంపిఈవొ లకు ఆమె అవగాహన కల్పించారు.కె వి కె గరికపాడు ఎస్ఎంఎస్ ఎన్.రాజశేఖర్ వరి, ప్రత్తి,మొక్కజొన్న, అపరాలను ఆశించే పురుగులు,తెగుళ్ళను నివారించే మందుల గురించి అవగాహన కల్పించారు.అనంతరం ప్రత్తి, మినుము పంటలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పి.మోనిష,మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. శ్రీనివాసరావు, జి.కొండూరు మండల వ్యవసాయ అధికారి ఎం.రామకుమార్, ఏవొ(టెక్)వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

● మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పంపిణీ చేసిన స్థానిక నాయకులు



**మంగళగిరి,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 18 వార్డుకు చెందిన ఉప్పల మల్లేశ్వరికి రూ. 1,60,000 విలువైన చెక్కును, తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామానికి చెందిన జొన్నా హరితకు రూ. 1,05,000 విలువైన చెక్కును టీడీపీ నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. సీఎం సహాయ నిధికి సిఫార్సు చేసిన మంత్రి నారా లోకేష్‌కు చెక్కులు పొందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం సీఎం చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మాజీ కౌన్సిలర్ దామర్ల పద్మజ, కారంపూడి చిరంజీవి, దామర్ల రాంబాబు, అందె మురళి, గాదె వినాయ్, శనకా బుజ్జి, కునపురెడ్డి రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# భీమావరంలో ఉచిత మెడికల్ క్యాంప్..



**భీమావరం,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ఖాజిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన వన్ హాస్పిటల్ టీమ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి మండల ఎస్సైశ్వేత, ఎంపీడీఓ మధుసూదన్ పాల్గొన్నారు. గోన్నాని మాట్లాడుతూ ఖాజిపల్లె గ్రామం లో ఉచిత మెడికల్ క్యాంపులో రక్త పరీక్ష షుగర్ బీపీ మరియు పలు పరీక్షలు చేసి ఉచితంగా మెడిసిన్ మాత్రల పంపిణీ చేయడం చాలా సంతోషంకరం అన్నారు. ఐదు గ్రామాల ప్రజలు దాదాపు 611 మంది ఖాజీపల్లె గ్రామం కొత్తూరు ధర్మారం దంపూర్ నర్సింగాపూర్ గ్రామాల నుండి ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ గత 15 రోజుల నుండి ఉమ్మడి గ్రామపంచాయతీ ఖాజీపల్లెల్లో చాలామంది నిరుపేదలు డెంగు మలేరియా చికెన్ గున్యా కీళ్ల నొప్పుల వ్యాధుల బారిన పడి నానా ఇబ్బందులు పడుతున్నరని తెలుసుకొని కరీంనగర్ లోని వన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ రెడ్డి ని సంప్రదించగా వారు సానుకూలంగా స్పందించి ఈ నెల 25 తారీకు రోజు వస్తామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా వన్ హాస్పిటల్ సభ్యులు డా గోవింద్ జాదవ్, డా హరిత రెడ్డి డా.సాయికృష్ణ,డా శివకుమార్ రెడ్డి, డా శ్రీకాంత్ సంతోష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి (కోఠి ) ఇజ్జగి ప్రసాద్ వన్ హాస్పిటల్ టీమ్ ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, మాజీ జడ్పీటీసీ భూక్యా తిరుమల లక్ష్మణ్, నాయకులు పోడేటి రవి , రైతు సంఘం అధ్యక్షులు కట్కూరి ప్రకాష్ రెడ్డి, గుండు తిరుపతి, ఉసప్మామల్ల శ్రీనివాస్, మెండే మల్లేష్, కేశవేణి సత్యనారాయణ, శివ, దాడి రాజా బాబు, ఏ సత్యనారాయణ, వనపర్తి రమేష్, గోదారి తిరుపతి, సత్తి రెడ్డి, కొమ్ము శ్రీనివాస్ యాదవ్, సురేందర్, మహేందర్, భాస్కర్, కొమ్ము జెరాజు యాదవ్, ఎండీ పాకురోద్దీన్, నాయకుడు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

● తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్



**తిరుపతి,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** నిరుపేద బడుగు బలహీన వర్గాల వారి జీవన విధానాన్ని మెరుగు పరచడం కోసం తెలుగు వెలుగుల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో పుట్టి పెరిగిన తెలుగుదేశం పార్టీ ఈరోజు జాతీయ పార్టీగా అవతరించి జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో లక్షల మంది పార్టీ సభ్యత్వం తో పటిష్టమైన నాయకత్వంతో ముందుకెళుతున్న తరుణంలో శనివారం జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నరసింహ యాదవ్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా వ్యాప్తంగా కూడా అన్ని నియోజకవర్గాలలో కూడా పార్టీ నాయకులందరూ కూడా ఒక ఉద్యమంగా నిర్వహించి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని నిరుపేద బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం మేనిఫెస్టోలో కన పరిచిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తున్న విధానాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లి అందరికీ కూడా భరోసా కల్పించే విధంగా నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ప్రచార కార్యక్రమం చేయాలని కోరారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లోని అన్ని డివిజన్ లనందు మరియు నియోజకవర్గస్థాయి మండలాల్లోని గ్రామాల్లో కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేస్తూ ముఖ్యంగా గ్రామస్థాయి నుంచి కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పటిష్టపరిచి పార్టీ వైభవానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త గుర్తుంచుకొని, గతం కంటే ఈసారి సభ్యత్వ నమోదును పెంచాలని పార్టీ శ్రేణులుకృషి చేయాలని, నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ.10వేలు వర్తిస్తుందని తెలియజేశారు. నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతి పరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు.

# పవర్ లిఫ్టింగ్ విజేతలను అభినందించిన ఎంఎల్ఏ సౌమ్య



**నందిగామ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** క్రీడలు పిల్లల మానసిక ఉల్లాసానికి మరియు జీవిత గమ్యాలకు సోపానాలని స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎంఎల్ఏ కార్యాలయంలో ఇటీవల గన్నవరం కేసరపల్లి గ్రామంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారియర్స్ జిమ్ సభ్యులను సౌమ్య అభినందించారు. బంగారు,సిల్వర్ మరియు రజత పథకాలను సాధించిన లకావత్ వెంకటేష్, పటాన్ రహీం,బాల సైదులు, నీరజ్ కుమార్,జాన్ మోజేష్,అబ్దుల్ రహీం, ఆదిపూడి సాయి కిషోర్, అక్కల రాజేష్,సుమన్,హేమంత్, స్పందన,రోహిలను సౌమ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రాము,కాసర్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోపిదేవి ఆలయంలో నాగుల చవితి ఏర్పాట్లపై సన్నాహక సమావేశం..



**మోపిదేవి/అవనిగడ్డ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో నవంబర్ ఐదున జరగనున్న నాగులచవితి పండుగ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని చల్లపల్లి ఎస్టేట్ దేవాలయంల ఉపకమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు అధ్యక్షతన జరిగింది. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ సన్నాహక సమావేశంలో ఈ సంవత్సరం నాగులచవితి పండుగ స్వామివారికి ప్రీతిపాత్రమైన మంగళవారం రావడంతో పెద్ద ఎత్తున భక్తులు స్వామి దర్శనానికి రానున్నట్లు అంచనా వేశారు. అధికసంఖ్యలో తరలివచ్చే భక్తజనులకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేసేందుకు శాఖలవారీగా సమీక్ష జరిపి ప్రణాళిక రూపొందించారు. పండుగ రోజైన ఐదో తేదీ మంగళవారం తెల్లవారు జామున 2.30 గంటలకు స్వామివారి నాగపుట్ట పూజ, మూడు గంటలకు శ్రీ స్వామి వారికి పంచామృత అభిషేకములు జరిపిన అనంతరం సాధారణ భక్తులను దర్శనమునకు అనుమతించనున్నట్లు ఆలయ కమీషనర్ డి. శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తమ శాఖలు చేస్తున్న ఏర్పాట్లను తాసిల్దార్ శ్రీవిద్య , సీఐ ఈశ్వరరావు , యస్.ఐ సత్యనారాయణ , పి.హెచ్.సి వైద్యులు లక్ష్మీ నాథ్ , ఎండిఓ స్వర్ణ భారతి , ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ , విద్యుత్ శాఖ ఏఈ పాండురంగారావు , అగ్నిమాపక శాఖ అధికారులు భక్తులకు ఇటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండడానికి వారు అందించనున్న సేవలను , సహకారాన్ని సమావేశంలో వెల్లడించారు.

# మండలంలో స్పీడ్ అందుకున్న ఆధార్



**విస్సన్నపేట,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ ఊపు అందుకోవటం జరిగింది. చిన్నపిల్లలకు కొత్త ఆధార్ డేట్ ఆఫ్ బర్త్ ఇంటిపేరు జిల్లా తదితర మార్పులు చేస్తున్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రాజధాని అభివృద్ధికి వరదలా నిధులు : ఎమ్మెల్యే పంతం నానాజీ

● ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు



**కాకినాడ రూరల్,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చొరవతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికి వరం అభివృద్ధికి బాటలు వేసే రూ. 2,245 కోట్లతో కొత్త రైలు మార్గం కాకినాడ పోర్టుకు కొత్త రైలు మార్గ కనెక్టివిటికి అనుసంధానం అయ్యేలా కేంద్ర మంత్రి మండలి అంగీకారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో రాష్ట్ర రాజధాని అమరావతికి రూ. 2,245 కోట్లతో కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి మండలికి, దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు అమరావతి అభివృద్ధి బాటలకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ పోర్టుకు కొత్త రైలు మార్గం అనుసంధానం అయ్యేలా అంగీకరిస్తూ పారదర్శకలు చేసిన కేంద్ర మంత్రి మండలికి,దేశ ప్రధాని నరేంద్ర మోడీకి అభినందనలు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అమరావతి రైల్వే లైన్ ఖచ్చితంగా మోడల్ రైలు మార్గంగా నిలుస్తుంది దీనివల్ల రాష్ట్ర రాజధానికి వచ్చే ప్రజలకు,అధికారులు, ఉద్యోగులకి కాకుండా వాణిజ్యపరంగా, వ్యాపారపరంగా కూడా ఈ రైలు మార్గం రాష్ట్ర అభివృద్ధికి,కాకినాడ జిల్లా అభివృద్ధికి క్రియాశీలకంగా మారబోతోంది అని హర్షం వ్యక్తం చేశారు.

# అర్హులైన వారందరికీ దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు

రాష్ట్ర ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ధరల స్థిరీకరణకై ఒక కమిటీని రాష్ట్ర ముఖ్యమంత్రి వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఆ కమిటీకి చైర్మన్ గాను ఆర్థికం, ఆరోగ్య, వ్యవసాయ శాఖల మంత్రులు సభ్యులుగా ఈ కమిటీలో ఉన్నారన్నారు. ఈ కమిటీ ఏర్పాటు అయిన తదుపరి కందిపప్పు రేటును రూ.180/– నుండి రూ.160/–కి తదుపరి రూ.150/–తగ్గించే విధంగా హోల్ సేల్ డీలర్లతో మాట్లాడం జరిగిందన్నారు. ఎవరూ ఊహించని విధంగా రేషన్ డిపోల ద్వారా కేజీ కందిపప్పు కేవలం రూ.67/– లకే అందజేయడం జరుగుచున్నదన్నారు. పామాయిల్ పై ఉన్న కస్టం డ్యూటీని కేంద్రం 7 శాతం నుండి 27 శాతానికి పెంచిన నేపథ్యంలో రూ.92/–ల ఉన్న దాని ధర దాదాపు రూ.130/– లకు పెరిగిందన్నారు. అయితే తమ కమిటీ చొరవతో దాని ధర రూ.110/– లకు తగ్గించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,300 అవుట్ లెట్స్ ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. అదే విధంగా ఉల్లిపాయి, టొమాటా ధరలను నియంత్రించేందుకు మార్కుఫెడ్ సహకారంతో రాయితీపై తక్కువ ధరలకే అన్ని కేంద్రాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం క్రింద అర్హులైన వారందరికీ 2029 వరకూ ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసే విధంగా దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అయితే రాష్ట్రంలోనున్న తెల్ల కార్డుల్లో 60 శాతం కార్డులకు మాత్రమే ఈ పథకం వర్తింపు అవుతున్నదని, మిగిలిన 40 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ మరియు కార్యదర్శి వీరపాండ్యన్, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గుడివాడను అత్యుత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషి : కూటమి నేతలు

● రూ.37 లక్షలతో కార్మిక నగర్ ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధికి శంకుస్థాపన చేసిన నేతలు



గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) : గత అనేక దశాబ్దాలుగా అపరిష్కృతముగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ.. గుడివాడను అత్యుత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. రూ.37.40 లక్షల నిధులతో గుడివాడ పట్టణం బేతవోలులోని ముస్లిం స్మశాన వాటిక (కబ్రస్థాన్) అభివృద్ధి పనులకు కూటమి నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి ముస్లిం సాంప్రదాయం ప్రకారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుడివాడ అభివృద్ధిపై ఎమ్మెల్యే రాము ప్రత్యేక దృష్టి పెట్టి.. పనిచేస్తున్నారన్నారు. గత అనేక దశాబ్దాలుగా నియోజకవర్గంలో తిష్ట వేసిన, సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని నాయకులు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రజల మంచి కోసం పనిచేస్తుందని కూటమి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, ముల్లపూడి రమేష్ చౌదరి, షేక్ ఇబ్రహీం, పోలాసి ఉమయ్య, షేక్ జానీ షరీఫ్, నిమ్మగడ్డ సత్యసాయి, కామేపల్లి తులసి బాబు, చేకూరు జగన్ మోహన్ రావు, పైడి ముక్కల వంశీ, నీరుడు సురేష్, సయ్యద్ జబీన్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, జనసేన పార్టీ నాయకులు పాలంకి సారథి, బోయిన చంటి, సందు పవన్.. ప్రభుత్వ ఖాజీ ఖలీల్ రెహమాన్, ముస్లిం మత గురువు నవీద్ అలం.. మజీద్ ఏ మహమ్మదీయ కమిటీ అధ్యక్షులు అమీర్ భాష, కార్యదర్శి బాబావలి, కోశాధికారి అబ్దుల్ ఖాదర్, మైనార్టీ నేతలు జమీర్ భాష, సయ్యద్ మహబూబ్ అలీ, షేక్ సుభాని సయ్యద్ నజీర్, షేక్ మీరావలి, ఇందిరానగర్ మసీద్ అధ్యక్షులు తాహిర్ భాష, షేక్ షౌకత్, సంషుద్దీన్, షేక్ జాన్ సైదా, బాబన్ సాహెబ్, చోటు, షేక్ అన్సారి, జనసేన నాయకులు నాగూర్ భాష, షేక్ హుస్సేన్, మసీద్ జమాత్ సభ్యులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# చదువుకున్న వ్యక్తికి అధికారమిస్తే ఎంత మంచి చెయ్యవచ్చో.. ఎమ్మెల్యే రాము ప్రత్యక్షంగా చూపిస్తున్నారు : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

● చౌటపల్లి గ్రామంలో రూ. 41.20లక్షలతో సీ.సీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే రావి...



గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) : చదువుకున్న వ్యక్తికి అధికారమిస్తే.. ప్రజలకు ఎంత మంచి చేయవచ్చో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రత్యక్షంగా చూపిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు.గత ఐదేళ్లుగా గుడివాడలో అరాచక పాలన సాగితే.. కేవలం ఐదు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు. గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో రూ. ఐదు లక్షల రూపాయలతో ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తు పనులు, రూ.41.20 లక్షలతో గ్రామంలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు కూటమినేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం రావి మీడియాతో మాట్లాడుతూ 5ఏళ్లలో అవినీతి తప్ప.. రోడ్ల అభివృద్ధికి గుప్పెడు మట్టి పొయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ప్రజలకు త్రాగునీరు కూడా అందించలేకపోయారని ఆయన మండిపడ్డారు. గుడివాడ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాము ఇప్పటికే రెండుసార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చారని రావి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి నాయకులు కామేపల్లి తులసి బాబు, చేకూరు జగన్మోహన్రావు, ముల్లపూడి రమేష్ చౌదరి, నిమ్మగడ్డ సత్యసాయి, వీరవరపు వంశీకృష్ణ.. చౌటుపల్లి గ్రామ టిడిపి నాయకులు అట్లూరి వెంకటరమణ ప్రసాద్, అట్లూరి సత్యనారాయణ, వెలగలేటి వీరయ్య వర్రే నాగరాజు, బండారి సాయిబాబు గుమ్మడి రాజు, పంచాయతీరాజ్ AE సూరిబాబు, RWS AE అట్లూరి వెంకటేశ్వరరావు, EOPRD శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ కార్యదర్శి హరికృష్ణ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# గుడివాడ జనసేన పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు..



గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) : శుక్రవారం ఉదయం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో నూతన చేరికలు జరిగాయి. శ్రీ కాళహస్తి కాలనీ మరియు టిడ్కో కాలనీ నుంచి భారీగా చేరికలు జరిగాయి. శ్రీ కాళహస్తి కాలనీ: కొమరాజు మణి కుమార్, గుంటిరెడ్డి సోమేశ్వర బాబు, నరం దిలీప్ కుమార్, కోన రమణ, మూగి సూర్యనారాయణ, రావడి దుర్గాప్రసాద్, పిల్లి తిరుపతి వెంకటేశ్వరరావు టిడ్కో కాలనీ : వరదా హరికుమార్, సరూరపు ఉమా, వరదా శివకుమార్, T. చిన్న వెంకటేశ్వరరావు, తమ్మ బసవ, వరదా శివ రమేష్, దుర్గావతి లు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఆయన చేస్తున్న అభివృద్ధిని నచ్చి జనసేన పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. గుడివాడ పట్నంలో వార్డు స్థాయిలో మరియు గ్రామస్థాయిలో పార్టీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, రూరల్ మండలం అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, ఉపాధ్యక్షుడు బట్టు రవి కిరణ్, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, షేక్ మీరా షరీఫ్, దుర్గా రావు, కమిటీ నాయకులు, వార్డ్ ఇన్చార్జిలు, నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు

# శ్రీరాంపురంలో భారీ అన్న సమారాధన..



గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) : స్థానిక శ్రీరాంపురం ఎనిమిదో వార్డు సత్యం గారి మిల్లు వద్ద వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి నవరాత్రుల ఉత్సవాల అనంతరం జరుగు శాంతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ దేవాలయం గత 37 సంవత్సరాలుగా గానుగుల కిషోర్ బాబు నీలి జయలక్ష్మి మచ్చ పద్మ గానుగుల రాజా తదితరులుచే నిర్వహించబడుతున్నది. ఈ అన్న సమారాధన కార్యక్రమం శివ క్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివశక్తి స్వామి వారి చేతుల మీదుగా ప్రారంభించబ డినది. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు విచ్చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 6000 మంది భక్తులు అమ్మవారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా శివశక్తి స్వామివారిని ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# పెరికీడు లో మందుబాబుల ఆగడాలు వరుస దొంగతనాలు

హనుమాన్ జంక్షన్,అక్టోబరు 25 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెరికీడు వంతెన వద్ద గురువారం రాత్రి దొంగతనం జరిగింది. పుట్టి దామోదరరావు గత కొంత కాలంగా బెంగుళూరు లో ఉంటున్నారు. ఇంటికి తాళం వేసి ఉండటంతో అదును చూసిన దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్, గ్యాస్ స్టౌవ్, విలువైన ఇత్తడి సామాను, ఇతర సామాన్లు,. సీలింగ్ ఫ్యాన్ తో సహా ఇంట్లో ఉన్న చిన్న చితక పాత్రలను దొంగిలించుకు పోయారు. హనుమాన్ జంక్షన్ ఎస్. ఐ, వెలుగుల సురేష్ సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నారు. దొంగలు ఆటోలో వచ్చి ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని గ్రామ-స్తులు అనుమానిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం పెరికీడు గ్రామంలోని సచివాలయంలో కూడా తలుపుల తాళాలు బద్దలు కొట్టి ప్రింటర్స్ ను ఎత్తుకు పోయారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి ఈ దొంగతనాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

● రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారన్నారు. వారి ఆదేశాలకు అనుగుణంగా గృహ నిర్మాణ కార్యక్రమాలను రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-2 మార్గదర్శకాలకు అనుగుణంగా 2025 నుండి 2029 మధ్య కాలంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున శాశ్వత గృహాలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. పిఎంఏవై-2 క్రింద లబ్దిదారులకు మరింత మేలు కలిగే విధంగా యూనిట్ కాస్టును పెంచాలని, లబ్దిదారులకు ఎటు వంటి గ్యారెంటీ లేకుండా మంజూరు చేసిన గృహాన్నే సెక్యూరిటీగా పెట్టుకుని ఋణాలు బ్యాంకులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరడం జరిగిందన్నారు. ఒక వైపు అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కూడా పెద్ద పీటవేస్తూ తమ ప్రభుత్వం ముందుకు వెళుతున్నదన్నారు. సామాజిక భద్రతా పింఛన్లను రూ.3 వేల నుండి 4 వేలకు పెంచడం, ఈ నెల 31 నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించడం, గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను చెల్లించడం తదితర సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అయితే వ్యక్తి గత కక్షలతో చెదురు మదురుగా రాష్ట్రంలో జరిగే దురదృష్ట సంఘటనలను ప్రభుత్వానికి ఆపాదిస్తూ ప్రభుత్వం పై బురద చల్లే విధంగా గత ముఖ్యమంత్రి ప్రయత్నించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎటు వంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల వ్యవసాయ, పట్టణ భూములు ఉన్నాయని, గత ప్రభుత్వ హయాంలో వాటి విలువ ఎంతో దిగజారి ఎన్నో లక్షల కోట్లను ప్రజలు నష్టపోయారన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి దూర దృష్టి కారణంగా మరియు ఆయనపై ఉన్న విశ్వాసం, భరోసా కారణంగా రాష్ట్రంలో ఆస్తుల విలువలు కూడా భారీ స్థాయిలో పెరిగాయన్నారు.

# ఉచిత ఇసుకపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

(మొదటిపేజీ తరువాయి)

బుకింగ్ చేసుకోవాలి. ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్, యాప్‌ను అధికారులు సిద్ధం చేశారు. ఉచిత ఇసుక విధానం నేపథ్యంలో ఇసుక కావాల్సినవారు ఇంటి వద్ద నుంచే నేరుగా బుక్ చేసుకునేందుకు వీలుగా ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది. కాగా..ఉచిత ఇసుక దారి మళ్లకుండా, ఇతరులు అధిక ధరలకు అమ్మకుండా నిఘా ఉంచేందుకు జిల్లాల వారీగా టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయనున్నారు. ఏ జిల్లాకు ఆ జిల్లా కలెక్టరే ఇందులోని అధికారులను నియమిస్తారు. గనులశాఖ, పోలీస్, ఎక్సైజ్, నీటిపారుదల, భూగర్భజలవనరులు.. తదితర శాఖల అధికారులతో కూడిన బృందం విస్తృతంగా తనిఖీలు చేయనుంది.

**మార్గదర్శకాలు జారీ..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పాత ఇసుక విధానాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. 2024 ఇసుక విధానం రూప కల్పన వరకూ సరఫరాకు మార్గదర్శకాలు జారీ చేసింది. 2019లో జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఇసుక విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. కొత్త ఇసుక విధానాన్ని తెచ్చే వరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి వరకు వినియోగదారులకి ఉచితంగా ఇసుక ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జీవో నంబర్ 43ను జారీ చేసింది. వినియోగదారుడు ఎత్తుడు, దింపుడు కూలీతో ఇతర చట్టబద్ధమైన పన్నులు చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల్లో పేర్కొంది.

**ప్రభుత్వ మార్గదర్శకాలు ఇవే...** జగన్ ప్రభుత్వం ఇచ్చిన రెండు ఇసుక పాలసీలను రద్దు చేస్తున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఉచిత ఇసుకపై విధి విధానాలు ఖరారు చేస్తూ జులైలో జీవో విడుదల చేసింది. 2024 కొత్త ఇసుక విధానాన్ని రూపొందించేంత వరకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ లేకుండా ఇసుక సరఫరా జరపాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. వినియోగదారులకు ఇసుకను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఇసుక సరఫరాపై మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇసుక తవ్వకాల నిమిత్తం జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. జిల్లా ఇసుక కమిటీల్లో జిల్లా ఎస్పీ, జేసీ సహా వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ఉండనున్నారు. జిల్లాల్లోని స్టాక్ పాయింట్లను స్వాధీనం చేసుకోవాలని జిల్లా ఇసుక కమిటీలకు సర్కార్ సూచనలు చేసింది. 49 లక్షల మెట్రిక్ టన్నుల మేర ఇసుక రాష్ట్రంలోని వివిధ స్టాక్ పాయింట్లల్లో అందుబాటులో ఉందని ప్రభుత్వం వెల్లడించింది. రిజర్వాయర్లు, చెరువులు, ఇతర నీటి వనరుల్లో డి-సిల్టేషన్ ప్రక్రియకు ఆదేశించింది. డి-సిల్టేషన్ ప్రక్రియ ఎక్కడెక్కడ చేపట్టాలనే అంశాలపై జిల్లా స్థాయి కమిటీలు నిర్ణయం తీసుకోనున్నాయి. ఇసుక లోడింగ్, రవాణా ఛార్జీలను నిర్ణయించే బాధ్యతను జిల్లా కమిటీకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. స్టాక్ పాయింట్ల వద్ద లోడింగ్, రవాణా ఛార్జీ చెల్లింపులను కేవలం డిజిటల్ విధానం ద్వారా జరపాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇసుకను తిరిగి విక్రయించినా ఇతర రాష్ట్రాలకు తరలించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. భవన నిర్మాణ మినహా ఇతర ఇసుకను మరే ఇతర అవసరాలకు వినియోగించొద్దని స్పష్టం చేసింది. ఇసుక అక్రమ రవాణా చేసినా, ఫిల్లింగ్ చేసినా పెనాల్టీలను నిర్ధారిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# బంటుమిల్లి రోడ్డులో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దంటూ ఎక్సైజ్ అధికారులకు వినతి..



గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) : పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే బంటుమిల్లి రోడ్డు ఏరియాలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ, స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు గుడివాడ ఎక్సైజ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ సీఐ వెంకటరమణకు, స్థానికులు వినతిపత్రం అందజేశారు. బంటుమిల్లి రోడ్డులో అనేక వ్యాపార సముదాయాలు ఉండడంతో ప్రతినిత్యం ప్రతిగానే ఉంటుందని అలాంటి ప్రాంతాల్లో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం ఇబ్బందికరమని అంతర్జాతీయ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్ అన్నారు. ప్రముఖ దేవాలయాలు కూడా బంటుమిల్లి రోడ్డులోనే ఉన్న నేపథ్యంలో, మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బెజవాడ బాజేశ్వరరావు, కురాళ్ల శ్యామ్ సుందర్ కుమార్, నూకల జ్యోతి, తిరువీధి శ్యామ్, బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు



కార్తీక వన సమాధాన కార్యక్రమం కోసం గుడివాడ యాదవ సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి కలిసిన గుడివాడ యాదవ ప్రముఖులు

-విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :

# పారిశుద్ధ్య నిర్వహణపై తనిఖీలు నిర్వహించిన గుడివాడ మున్సిపల్ కమిషనర్..



గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) : గుడివాడ పురపాలక సంఘ ప్రజారోగ్యశాఖలో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ పి. శ్రీనివాసరావు లు ఈ క్రింద పేర్కొన్న ప్రాంతములను తనిఖీచేయుట జరిగింది.. ఏలూరు రోడ్డు, కోతిబొమ్మసెంటర్, బంటుమిల్లిరోడ్, ముబారక్ సెంటర్, విజయవాడ రోడ్, పాటిమీద, బైపాస్ రోడ్ ఆర్.టి.సి. బస్టాండ్ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డు సత్యనారాయణపురం, కాకర్లవీధి, రాజేంద్రనగర్ మొదలగు ఏరియాలలో శానిటేషన్ వెహికల్స్ చెత్తచెదారమును తొలగించి సున్నము మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లించుట జరిగింది. గార్బేజ్ కలెక్షన్ కొరకు 30 క్లాప్ వెహికల్స్ వార్డులలోనికి రావడం జరిగినది మరియు అన్నివార్డులలోని నిల్వచెత్తలను తొలగించి డిస్ఇన్ఫెక్షన్ చేశారు. అలాగే బంటుమిల్లి రోడ్ లోని చికెన్ షాపులను తనిఖీ చేశారు. మధ్యాహ్నం 11వ వార్డు 16వ వార్డు 30వ వార్డు మరియు 35వ వార్డుల నందు జరిగిన గ్యాంగ్ వర్క్ ను సందర్శించి వార్డులో డ్రైన్ క్లీనింగ్ మరియు పిచ్చిమొక్కలు, కాలువపోగులను తొలగించడాన్ని పర్యవేక్షించారు. పట్టణములో అన్ని ప్రధాన రహదారులలో ఉదయం 5-30 నుండి ఉదయం 6-30 వరకు బ్రషింగ్ ఏర్పాటు చేయుట జరుగుచున్నది. ప్రతిరోజు సాయంత్రం 3 వార్డులలో ఫాగింగ్ చేశారు.

# రామ్ సేవా సమితి ఆధ్వర్యంలో 500 రోజులు పూర్తి చేసుకున్న అల్పాహార కార్యక్రమం







ఎల్బీనగర్, అక్టోబరు 25 (వార్తాప్రభ) : రామ్ సేవ సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలలో భాగంగా దిల్ శుక్ నగర్ లో ప్రతి రోజు ఉదయం ఉచితంగా అల్పాహారం కార్యక్రమం ఏర్పాటు చేసి నేటికీ 500రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం జీహెచ్ ఎం సి డిప్యూటీ ఈ ఈ .చందన.. హాజరై నిర్వాహకులతో కలిసి అల్పాహారాన్ని పేదలకు అందించారు. ఈ సందర్బంగా రామ్ సేవ సమితి 500రోజులు దిగ్విజయంగా అల్పాహారం స్వచ్ఛందంగా అందివ్వడం అభినందనీయమని కొనియాడారు. రుచికరమైన వేడి వేడి టైపిన్స్ అందిస్తున్నారని ఉదయాన్నే వివిధ పనుల నిమ్మిత్తం బయటకు వెళ్లే వారికీ చాలా ఉపయోగ పడుతుందన్నారు. ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఆటో డ్రైవర్లు. మున్సిపల్ కార్మికులు .కాలేజీకి వెళ్లే విద్యార్థులు. వివిధ పనులకు వెళ్లేవారు ఉదయం పూట అల్పాహారానికి వచ్చి అల్పాహారం చేసి వెళుతున్నారని వివిధ కార్మికులకు అందుబాటులో ఉండే విధంగా అల్పాహారం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని. కార్మికులు 500 రోజుల నుండి రోజు ఉదయం పూట టిఫిన్ చేయడం చాలా సంతోషంగా ఉందని వివిధ రకాల వంటలతో మాకు అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో రామ్ సేవ సమితి పౌండర్ విజయ్ కుమార్ అగర్వాల్, అధ్యక్షులు కుంచం నరసింహ రావు, జనరల్ సెక్రటరీ నాగమల్ల అనిల్ కుమార్, అరుణ, దాతలు తదితరులు హాజరయ్యారు.

# వైఎస్సార్ అభిమానులకు షర్మిల మూడు పేజీల బహిరంగ లేఖ

(మొదటిపేజీ తరువాయి)



సమానంగా పంచాలి అనుకున్నారు. కాబట్టే ఈ రోజు వరకు వీటి గురించి మాట్లాడుతున్నాం.

**ఏ స్వార్థం లేకుండా ఆయన పార్టీని భుజాలపై మోశాను..** నాకంటూ వ్యక్తిగతంగా ఈ ఆస్తులపై మోజు లేదు. వీళ్లు పెట్టిన హింసలకు ఈ ఆస్తులు కావాలనే కోరిక కూడా లేదు. కేవలం నా బిడ్డలకు ఈ ఆస్తులు చెందాలి అనేది రాజశేఖర్ రెడ్డి అభిమతం గనుక.. ఈ రోజు వరకు కూడా అమ్మైనా, నేనైనా తపన పడుతున్నాం. ఇప్పటికీ అమ్మ వెయ్యి సార్లు వీళ్లను అడిగి ఉంటుంది. వందల కొద్దీ లేఖలు రాసి ఉంటుంది. అయినా నా బిడ్డలకు చెందాల్సిన ఆస్తిలో ఒక్కటి కూడా ఇవ్వలేదు. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత 10 ఏళ్లు జగన్ ఇబ్బందులు పడితే, అవి నా ఇబ్బందులు అనుకొని.. నా శక్తికి మించిన సాయం చేశాను. తోడబుట్టిన వాడికోసం నా బిడ్డలను సైతం పక్కనపెట్టి ఆయన్ను, ఆయన పార్టీని ఏ స్వార్థం లేకుండా నా భుజాల మీద మోశాను. ఆ 10 ఏళ్లు నా అవసరం ఉంది అనుకున్నారో.. ఏమో.. నన్ను బాగానే చూశారు. పెద్ద కూతురు అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఊహించినట్లుగానే గ్రాండ్ చిల్డ్రన్ నలుగురు సమానం అన్నట్లుగానే వ్యవహరించారు. ఆ 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చామని చెప్తున్నది ఇందులో భాగంగానే. ఆ 10 ఏళ్లు నా బిడ్డలకు సమాన వాటా ఉందని గుర్తిస్తూ.. కంపెనీలోని డివిడెండ్‌లో సగం వాటా నాకు ఇవ్వడమే ఈ రూ. 200 కోట్లు. వాళ్లు చేసింది ఉపకారం కాదు. ప్రేమతో ఇచ్చింది అంతకంటే కాదు. నాకు సమాన వాటా ఉంది కాబట్టి డివిడెండ్‌లో సగం వాటా ఇచ్చారు. అది కూడా అప్పుగా చూపించమన్నారు.

**సీఎం కాగానే జగన్ మారిపోయారు..** సీఎం కాగానే జగన్ గుర్తుపట్టలేనంతగా మారిపోయారు. నాపై చిన్నచూపే కాదు.. సీఎం కాగానే విడిపోదామని ప్రతిపాదించారు. విడిపోవద్దని అమ్మ, నేను చెప్పాం. ఆస్తులు పంచుకుందామని విజయవాడకు రమ్మన్నారు. భారతి సిమెంట్స్, సాక్షిలో ఎక్కువ వాటా కావాలని అడిగారు. 60 శాతం తీసుకుంటా.. 40 శాతం ఇస్తా అని జగన్ ప్రతిపాదించారు. ఆ తర్వాత అరగంటలో ఆస్తుల వాటా తేలిపోయింది. కొద్ది వారాల్లోనే ఎంవోయూ కూడా తయారైంది. నాకు రావాల్సిన వాటా ఇచ్చారు తప్పితే.. ప్రేమాభిమానాలతో కాదు. 2021లో నేను రాజకీయాల్లో అడుగుపెట్టా. జగన్‌కు ఇష్టం లేకుండా వచ్చానని కోపమొచ్చింది. రాజకీయాల్లో నన్ను అణచి వేసేందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు. ఆంధ్రాలో కాంగ్రెస్ తరఫున ప్రచారం చేస్తే అవమానించారు. సోషల్ మీడియాలో నాపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. నన్నే కాదు.. వివేకాపైనా సాక్షి మీడియాలో అసభ్యకరంగా ప్రచురించారు. ఎన్నికల్లో ఓటమికి నేనే కారణమని బలంగా నమ్మారు. విరోధం వద్దు.. మాట్లాడుకుందామని బంధువులను పంపారు. జగన్, భారతి, అవినాష్‌కు వ్యతిరేకంగా మాట్లాడొద్దని షరతు పెట్టారు. బంధువులు ఎంత ఒత్తిడి చేసినా ఆ షరతులకు నేను ఒప్పుకోలేదు. అదే కోపంతో మళ్లీ నాతో పాటు అమ్మపై ఎన్‌సీఎల్‌టీలో కేసు వేశారు. మేం మోసం చేసి షేర్లు తీసుకున్నామని పేర్కొన్నారు.

**తల్లిపై కేసు వేసిన దుర్మార్గుడనే పేరు వస్తుందనే..** ప్రజల్లో అమ్మపై కేసు వేసిన దుర్మార్గుడనే పేరు వస్తుందని మాట మార్చారు. జగన్ బెయిల్ రద్దుకు కుట్ర చేస్తున్నామనే అభియోగం మోపారు. నిజానికి బెయిల్ రద్దు కాదు.. ఎందుకంటే సరస్వతి షేర్స్ అటాచ్ కాలేదు. కంపెనీల్లో ఈడీ అటాచ్ చేసింది షేర్లను కాదు.. రూ.32కోట్ల విలువైన భూములనే. షేర్ల బదిలీకి, ఆయన బెయిల్ రద్దుకు ఎలాంటి సంబంధం లేదు. సొంత తల్లిని కోర్టుకు ఈడ్చడం.. ఆ తల్లికి ఎంత అవమానం? అమ్మను బాధపెట్టొద్దని.. అన్యాయంగా మాపై కేసు వేసిన సంగతి బయటపెట్టలేదు. కానీ కేసు వేసిన నెల రోజులకు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీని వెనుక జగన్ కారణమని ఎందుకు అనుకోకూడదు? నేను జగన్‌కు లేఖ రాస్తే.. అది తెదేపా సోషల్ మీడియా ఖాతాలో పోస్టయితే నాకేంటి సంబంధం? నేను కానీ.. నా మనుషులు కానీ బయటపెట్టలేదని బైబిల్‌పై ప్రమాణం చేస్తా. చంద్రబాబు చేతిలో బాణం కావాల్సిన అవసరం వైఎస్సార్ బిడ్డకు లేదు. జగన్ ఎవరి కొంగు చాటున ఉండి ఇదంతా చేస్తున్నారో అందరికీ తెలుసు. ఆస్తి, అధికారం కోసం ఇదంతా చేస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారు. నా గురించి తెలియాలనే వాస్తవాలను మీ ముందుంచుతున్నా.. నా గురించి తెలియాలనే వాస్తవాలను మీ ముందు ఉంచుతున్నా. నేను మోసం చేసినట్లు, ఆస్తి కోసం అత్యాశ పడినట్లు భావించవద్దనే ఈ లేఖ రాశా. ఎంవోయూ నా చేతుల్లో ఐదేళ్లున్నా.. ఒక్క ఆస్తి కూడా ఇవ్వలేదు. ఏ ఒక్క మీడియా, కోర్టుకు ఎంవోయూ విషయాన్ని నేను బయటపెట్టలేదు. ఆర్థికంగా ఇబ్బంది పడినా కుటుంబ గౌరవం కోసం ఎంవోయూను బయటపెట్టలేదు. వైఎస్సార్ అభిమానులను మానసిక క్షోభకు గురిచేసిందెవరో మీకు తెలుసు. కుటుంబ బంధం, స్నేహబంధంతో మనుషులు ఒక్కటవుతారు. 'వైఎస్సార్ బంధం' ఏర్పరచుకున్న ప్రతి వైఎస్సార్ బంధువుకి వివరణ ఇస్తున్నా. అమ్మను, నన్ను తప్పుగా అర్థం చేసుకోవద్దనే వాస్తవాలు చెబుతున్నా"అని షర్మిల లేఖలో పేర్కొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188